



నాయకుడు పుట్టడు. తయారవుతాడు. పరిస్థితులు తయారు చేస్తాయి. నిచ్చెనలు వేస్తాయి. అందుకోవడమే చాతుర్యం. నేపథ్యమూ, సంపదా అదనపు చేర్పు మాత్రమే. కృషి, పట్టుదల, ఓర్పు, ప్రజలతో మమేకమయ్యే గుణం.. ఇవీ ముఖ్యం. వీటన్నింటినీ పుణికిపుచ్చుకున్న వాడు నారా చంద్రబాబు నాయుడు. ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయ చరిత్రలో ఎన్నటికీ చెరగని సంతకం. ఈ రైతుబిడ్డ రాజకీయ ప్రస్థానంలో ప్రతి మలుపూ ఒక ఆశ్చర్యం.. అవకాశాలను వెతుక్కుంటూ వెళ్లిన తీరు అద్భుతం! నేడు 75వ పుట్టినరోజు జరుపుకుంటున్న చంద్రబాబుకు జిల్లా ప్రజల జేజేలు!

కుప్పం చంద్రుడు.. దటీజ్ చంద్రబాబు! 8వ పేజీలో

# సుదీర్ఘ నిరీక్షణకు తెర

**డీఎస్సీ నిర్వహణకు షెడ్యూల్ విడుదల**

**ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1478 టీచర్ పోస్టుల భర్తీ**

| విభాగం | ఖాళీ పోస్టుల సంఖ్య |
|---|---|
| ఎస్జీటీ | 976 |
| ఎస్ఏ తెలుగు | 38 |
| ఎస్ఏ హిందీ | 17 |
| ఎస్ఏ ఇంగ్లీష్ | 104 |
| ఎస్ఏ మ్యాథ్స్ | 30 |
| ఎస్ఏ ఫిజిక్స్ | 29 |
| ఎస్ఏ బయాలజి | 63 |
| ఎస్ఏ సోషల్ | 130 |
| ఎస్ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్ | 86 |
| ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలు | 5 |
| మొత్తం | 1478 |

చిత్తూరు సెంట్రల్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) : ఏళ్ళ తరబడి టీచర్ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న డీఎస్సీ అభ్యర్థుల నిరీక్షణ ఫలించింది. డీఎస్సీ నిర్వహణకు శనివారం రాత్రి ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. నేడు విడుదల కానున్న నోటిఫికేషన్‌తో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో దాదాపు 1478 ఉపాధ్యాయ పోస్టులను ప్రభు త్వం భర్తీ చేయనుంది. ప్రభుత్వ, జడ్పీ, ఎంపీపీ, మున్సిపల్ యాజమాన్యాల పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ, వ్యాయామ) 1473 పోస్టులు భర్తీ చేయనుండగా, ట్రైబల్ వెల్ఫేర్ (ఆశ్రమ) పాఠశాలల్లో మరో ఐదు పోస్టులు(మ్యాథ్స్ 1, ఫిజిక్స్ 1, బయాలజీ 1, ఎస్జీటీ 2)తో కలుపుకుని మొత్తంగా 1478 టీచర్ పోస్టులు భర్తీ కానున్నాయి. జూన్ 6వ తేదీ నుంచి జూలై 6వ తేదీ వరకు సబ్జెక్టుల వారీగా డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తారు.

### గతేడాది నవంబరులోనే టెట్ ఫలితాలు

మెగా డీఎస్సీ ప్రకటిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం గతేడాది జూలైలో టీచర్స్ ఎలిజిబులిటీ టెస్టు(టెట్) పరీక్షలు నిర్వహించి, ఫలితాలను నవంబరు మొదటి వారంలో విడుదల చేసింది. చిత్తూరు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, ఇతర ప్రాంతాలకు చెందిన 6876 మంది పరీక్షలు రాసారు. టెట్‌లో అర్హత సాధిస్తేనే డీఎస్సీ రాయడానికి అర్హులవుతారు.

# బంగారు భవిష్యత్తుకు దిక్సూచి

- 30స్టాల్స్ ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు
- ప్రారంభానికి ముందునుంచే పోటెత్తిన విద్యార్థులు
- పిల్లలతో సహా తరలివచ్చిన తల్లిదండ్రులు
- నేడు కూడా కొనసాగనున్న ఆంధ్రజ్యోతి ఎడ్యుకేషన్ ఎక్స్‌పో

తిరుపతి(విద్య/రూరల్), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ తర్వాత ఏయే కోర్సులు అందుబాటులో ఉంటాయి? ఏ విభాగంలో ప్రొఫెషనల్ విద్యను ఎంచుకోవాలి? ఏ విద్యా సంస్థలో చేరాలి? ఎంచుకున్న విద్యాసంస్థల్లో సీటు పొందడం ఎలా? ఫీజులెలా ఉంటాయి? ఇలాంటి సందేహాలను అప్పటికప్పుడే నివృత్తి చేసి విద్యార్థులకు దిశానిర్దేశం చేసి పెద్దలకు ఊరటనిచ్చే దిక్సూచిలా నిలచింది ఆంధ్రజ్యోతి-ఐఆర్ఎంఎస్(ఇంటిగ్రేటెడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్) ఎడ్యుకేషన్ ఎక్స్‌పో. రెండు రోజుల పాటు తిరుపతిలో నిర్వహించనున్న ఎక్స్‌పో శనివారం ఉదయం ఎయిర్ బైపాస్ రోడ్డులోని పీఎల్ఆర్ కన్వెన్షన్ హాల్లో ప్రారంభమైంది. విద్యా ప్రముఖులు జ్యోతి ప్రజ్వలనతో ఎక్స్‌పోను ప్రారంభించారు. ప్రముఖ విద్యాసంస్థ అపోలో యూనివర్సిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నరేశ్‌కుమార్‌రెడ్డి రిబ్బన్ కత్తిరించగా రాజలక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్ర, తెలంగాణ మార్కెటింగ్ హెడ్ రమ్యకృష్ణ, టర్న్‌కీ ఈవెంట్స్ సీఈవో రాధాకృష్ణన్, ఐఆర్ఎంఎస్ ఫౌండర్ అండ్ సీఈవో రాజ.సి, ఆంధ్రజ్యోతి అసిస్టెంట్ ఎడిటర్ ఆర్.ఎం.ఉమామహేశ్వరరావు, బ్రాంచ్ మేనేజర్ సురేష్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఎక్స్‌పోను ప్రారంభించారు.





● **ఎక్స్‌పో వైపే అందరి అడుగులు :** శనివారం ఉదయం 11 గంటల సమయంలో ఎడ్యుకేషన్ ఎక్స్‌పో ప్రారంభం కాగా అంతకు ముందు నుంచే విద్యార్థులు పోటెత్తారు. బిడ్డలతో తరలివచ్చిన తల్లులు, తండ్రులు కొందరైతే స్నేహితులతో వచ్చిన విద్యార్థులు మరికొందరు. కొన్ని కళాశాలల అధ్యాపకులు కూడా తమ విద్యార్థులను ఎక్స్‌పోకు తీసుకువచ్చారు. దీంతో పీఎల్ ఆర్ కన్వెన్షన్ హాల్ విద్యార్థులు, పెద్దలతో నిండిపోయింది. విద్యాసంస్థల సహాయ కేంద్రాలు కిక్కిరిసిపోయాయి. తమకు కావాల్సిన కోర్సులు అందించే విద్యాసంస్థలకు చెందిన స్టాళ్లకోసం ఎక్స్‌పోలో ఆసక్తిగా వెతికారు. ఆయా స్టాళ్లలోని ప్రతినిధులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బ్రోచర్లు తీసుకున్నారు. అందులోని కోర్సుల వివరాలను చదువుతూ వాటి గురించి చర్చించుకుంటూ లక్ష్యం నిర్దేశించుకునేందుకు మార్గం చిక్కిందన్న భరోసాతో ఇంటికి మళ్లారు. ఎక్స్‌పో రాత్రి 7గంటల వరకు కొనసాగింది. ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, ఎక్కడో దూరానవున్న అవకాశాలన్నింటినీ పోగుచేసి విద్యార్థులకు అందించిన ఆంధ్రజ్యోతి-ఐఆర్ఎంఎస్ ఎక్స్‌పోకు మొదటిరోజు విశేష ఆదరణ లభించింది. ఆదివారం కూడా ఎక్స్‌పో కొనసాగనుంది.

**తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి**

ఈ-ప్రొక్యూర్‌మెంట్ నిట్ నెం. 01 టు 10/
డి.యమ్/ 2025-2026, తేది: 19.04.2025

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి సాంకేతిక విభాగము నందు 10 (పది) పనులకు గాను అర్హత కలిగిన రిజిష్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి "e" టెండర్లు కోరుచున్నాము. బిడ్డు వివరములు కొరకు www.apeprocurement.gov.in లో చూడగలరు.

సం/- శ్రీమతి ఎన్.మౌర్య, IAS, ఉపాధ్యక్షులు, తుడ, తిరుపతి







# జేఈఈ మెయిన్స్‌లో జయకేతనం

● మెరుగైన ర్యాంకులతో మెరిసిన విద్యార్థులు


ఎం.భానుచరణ్‌రెడ్డి

తిరుపతి(విద్య), ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్-2 ఫలితాలు వెలువడ్డాయి. శుక్రవారం అర్ధరాత్రి దాటాక ప్రకటించిన ఈ ఫలితాల్లో జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభచాటారు. ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలకు ఈనెల 2 నుంచి 9వ తేదీ వరకూ ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఓపెన్ కేటగిరీలో శ్రీకాళహస్తికి చెందిన ఎం.భానుచరణ్‌రెడ్డి 99.99 పర్సంటైల్‌తో 158వ ర్యాంకు పొందారు. 99.98 పర్సంటైల్‌తో తిరుపతికి చెందిన మణిదీప్‌రెడ్డి 274, మహేష్ 298, కృష్ణవంశీ 331 ర్యాంకులు సాధించారు. 99.98 పర్సంటైల్‌తో చిత్తూరుకు చెందిన నిఖిల్ 386, తిరుపతికి చెందిన జశ్వంతి 458వ ర్యాంకు పొందారు. 99.97 పర్సంటైల్‌తో చిత్తూరుకు చెందిన ధనుష్ 466, 99.97 పర్సంటైల్‌తో అనంతపురం పెనుగొండకు చెందిన హిమేష్ రాఘవచంద్ర 502వ ర్యాంకు సాధించారు. ఈడబ్ల్యూఎస్ విభాగంలో 99.938 పర్సంటైల్‌తో పూర్వపు ఉమ్మడి జిల్లా తంబళ్లపల్లి మండలం కుక్కరాజపల్లి విద్యార్థి అరుణ్‌కుమార్‌రెడ్డి 82, వంశీకృష్ణారెడ్డి 98 ర్యాంకులు పొందారు. బాలికల విభాగంలో 99.90 పర్సంటైల్‌తో తిరుపతికి చెందిన యశ్విత 1535వ ర్యాంకు సాధించి గ్రేటర్ రాయలసీమలో టాప్ ర్యాంకర్‌గా నిలిచింది.


మణిదీప్‌రెడ్డి - మహేష్ - కృష్ణవంశీ - నిఖిల్ - జశ్వంతి


ధనుష్ - హిమేష్ రాఘవ చంద్ర - అరుణ్‌కుమార్‌రెడ్డి - వంశీకృష్ణారెడ్డి - యశ్విత

# పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

బాలాయపల్లి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం వెందోడు - నిడిగల్లు రైల్వేస్టేషన్ల మధ్యలోని జయంపు సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి తిరుపతి నుంచి విజయవాడ వైపు వెళుతున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. అడ్డుగా వచ్చిన గేదెలను రైలు ఢీకొనడంతో పట్టాలు తప్పింది. అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే రైలును నిలిపివేశారు. ఈ ఘటనతో ఈ మార్గంలో కొంత సమయం పాటు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రైల్వే అధికారులు పట్టాలకు మరమ్మతులు చేపట్టి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ఘటనలో దాదాపు 10 గేదెలు చనిపోయినట్లు తెలుస్తోంది.





## అంగన్వాడీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో ఇందిరమ్మ

రామచంద్రాపురం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): అంగన్వాడీల్లో చదివిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఎంపీడీవోలు ఇందిరమ్మ, మార్కండేయ్యనాయుడు కోరారు. శనివారం అంగన్‌వాడీ సిబ్బందికి వారు ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఎంఈవో జయవేలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రేవతి, పావన, అంగన్‌వాడీలుపాల్గొన్నారు.

## తలారిపల్లెలో ఉచిత వైద్యసేవలు



పాకాల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): తలారిపల్లెలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. తిరుపతి ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్, వాసన్ ఐ కేర్ వైద్య బృందాలు 199 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. విశ్రాంత తహసీల్దార్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నారాయణాద్రి వైద్యులు డాక్టర్ బి.రాజ్యలక్ష్మీ, వాసన్ ఐకేర్ బి.సుజాత, రాజు, శ్రీనివాసులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



పాకాల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మద్దినాయనిపల్లె విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. శనివారం ఈఈ చిన్నరెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఈ సబ్‌స్టేషన్ పరిధిలో లోవోల్టేజి సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి రూ.1.09 కోట్లతో అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశామన్నారు. ఈఈ రవికుమార్, డిఈఈ జీవన్ కుమార్ రెడ్డి, నాగరాజు, ఏఈఈ హరిప్రసాద్, ఏఈలు పూర్ణ, మోహన్, నాయకులు ఎ.బాలాజీ, అనంతనేని బుల్లి పాల్గొన్నారు.

## బంగారు తిరుచ్చిపై కల్యాణ వెంకన్న

చంద్రగిరి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): శ్రీనివాసమంగాపురంలో శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారి సుప్రభాత సేవతో మేల్కొలిపి, నిత్యకట్ల కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లను కల్యాణ మండపంలో వేంచేపు చేసి, ఆగమ శాస్త్రోక్తంగా కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో ఉత్సవర్లకు ఊంజల్ సేవను కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లను విశేషంగా అలంకరించారు. తిరుచ్చి వాహనంపై స్వామిని అధిష్టింపజేశారు. స్వామి ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ప్రత్యేక డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు వెంకటస్వామి, మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, అర్జితం ఇన్స్‌స్పెక్టర్ ధనశేఖర్, అర్చకులు బాలాజి రంగాచార్యులు, శేషాద్రిచార్యులు, నారాయణాచార్యులు, పార్థసారధి, జమేదర్ చిరంజీవి, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.




# పరిశుభ్రత అందరి సామాజిక బాధ్యత


ఆసుపత్రిలో చెత్త ఊడుస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, ఎమ్మెల్యే నాని

చంద్రగిరి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): పట్టణంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని, ఎస్పీ హర్షవర్ధన్‌రాజులు ఇందులో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మన పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగతంగా ప్రారంభం కావాలన్నారు. దీనిని సామాజిక బాధ్యతగా భావిస్తే పరిసరాలు క్లీన్-గ్రీన్‌గా ఉంటాయన్నారు. ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సీహెచ్‌సీలో చెత్తను తొలగించారు. అక్కడ నుంచి ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రసాద్, ఎంపీడీవో వెంకటరత్నం, తహసీల్దార్ శివరామసుబ్బయ్య, టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు, సర్పంచ్ రూపారామ్మూర్తి, టీడీపీ నాయకులు రమేష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, గౌస్‌బాషా, కొటాల సుధా, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

**చెత్తను విసరడం మానుకోవాలి**


ఘాట్‌రోడ్డు పరిశుభ్రతలో పాల్గొన్న వెంకయ్యచౌదరి

తిరుమల, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): తిరుమలలో భక్తులు వాహనాల నుంచి చెత్తను విసడం మానుకోవాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా శనివారం ఉదయం ఘాట్‌రోడ్డులోని కుంకాల పాయింట్ వద్ద ఆయన సిబ్బందితో కలిసి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ.. తిరుమల ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, తినుబండారాలు, వాటర్ బాటిళ్లను తీసుకువచ్చి రోడ్ల పక్కన విసిరి వేస్తున్నారన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా మొదటిఘాట్‌రోడ్డులో ఈ చెత్తను తొలగించాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో 400 మంది టీటీడీ సిబ్బందితో పాటు పోలీసులు, తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా భాగమయ్యారన్నారు. ఆయన దిగువ ఘాట్‌రోడ్డు మార్గంలోని 8 ప్రాంతాల్లో చెత్తను తొలగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో రాజేంద్ర, గార్డెన్ సూపరిటెండెంట్ శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్ పాల్గొన్నారు. **రామచంద్రాపురం:** ఎంపీడీవో కార్యాలయంనుంచి విద్యార్థులు, పలుశాఖల అధిఆకరులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ఈ-వేస్ట్‌పై ర్యాలీ నిర్వహించారు. ఆర్‌సీపురం ప్రధాన కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేశారు.ఎంపీడీవో ఇందిరమ్మ, డీటీ అన్వర్ బాషా, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, ఆర్ఐ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆగమేఘాలపై నెయ్యి వ్యర్థాల తొలగింపు


నెయ్యివ్యర్థాల తొలగింపును పరిశీలిస్తున్న డీపీవో సుశీలాదేవి

తిరుచానూరు, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపం సమీపంలోని పంచాయతీ డ్రైనేజీలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంపై జిల్లా అధికారులు స్పందించారు. సకాలంలో విజిలెన్సు, అగ్నిమాపక సిబ్బంది స్పందించి మంటలను ఆర్పివేసిన సంగతి తెలిసిందే. ఆలయం గేటు నెంబరు-3 వద్ద జరిగిన ప్రమాదంపై శనివారం ఉదయం కలెక్టర్ వెంకటేశ్వర్ ఆరా తీశారు. ఆయన ఆదేశాలతో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి సుశీలాదేవి తిరుచానూరుకు చేరుకుని మురుగుకాలువలో కలుస్తున్న నెయ్యి వ్యర్థాలను తొలగించారు. అరటన్ను వ్యర్థాలను వెలికితీశారు. ఇదే ఘటనపై టీటీడీ ఈవో శ్యామలరావు, జేఈవో వీరబ్రహ్మం ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్, విజిలెన్సు అధికారులను ఆరా తీశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోజూ ఆలయంలో లడ్డూ ప్రసాదాలకు సుమారు 600 కేజీలు నెయ్యి వినియోగిస్తారు. అందులో సుమారు 20 కేజీల వరకు వ్యర్థాలుగా మిగిలిపోతాయి. ఈ వ్యర్థాలను అమ్మవారి ఆలయంలోని పోటు నుంచి పైపులైన్‌లోకి వదిలేస్తుండటంతో గేటు నెంబరు 3 వద్ద రోడ్డుపైకి వచ్చేస్తున్నాయి. దీంతో భక్తులు జారిపడిన ఘటనలు ఉన్నాయి. వాహనదారులు ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. వర్షాకాలం వస్తే భారీగా నెయ్యి వ్యర్థాలు రోడ్డుపైకి వస్తున్నాయి. టీటీడీ అధికారులు ఈ విషయాలను తెలుసుకున్నారు. ఇకపై వ్యర్థాలను పైపులైన్‌లో వేయకుండా వెలుపలకు తరలించాలని ఆదేశించారు. ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్‌ను వివరణ కోరగా ఇకపై లడ్డూప్రసాదాల తయారీ ముగిశాక వేస్టేజీ నెయ్యిని నిల్వ ఉంచి వెలుపలకు తరలిస్తామన్నారు. సీఐ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు కూడా సంఘటనపై విచారించాయి.

## వసతి గృహాల పరిశీలన


వసతిగృహాన్ని పరిశీలిస్తున్న అప్పారావు,సభ్యులు

తిరుచానూరు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బాలుర, బాలికల ప్రత్యేక వసతిగృహాలను రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం, ఆదిలక్ష్మి, త్రిపర్ణ, జంగం రాజేంద్రప్రసాద్, బత్తుల పద్మావతి శనివారం పరిశీలించారు. నిరంతరం పర్యవేక్షించాలని వసతిగృహ సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు తరచుగా వైద్యపరీక్షలను నిర్వహించాలన్నారు. భోజన నాణ్యత, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై ఆరా తీశారు. హాస్టళ్ల సూపరింటెండెంట్లు శరత్‌బాబు, జయశ్రీ, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీధర్ పాల్గొన్నారు.


## ప్రణీత్ ఫౌండేషన్ సేవలకు ప్రశంస


వెంకయ్యనాయుడికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రణీత్

తిరుచానూరు, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఉచిత మార్చురీ అంబులెన్సు సేవలు ప్రశంసనీయమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు అన్నారు. శనివారం హైదరాబాద్‌లో ఆయనను ఎడిఫై స్కూల్స్ డైరెక్టర్, ప్రణీత్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రణీత్ పెనుమాడు మర్యాదపూర్వకంగా కలిశారు. పాఠశాల కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వెంకయ్యానాయుడు అభినందించారు. నిరుపేదలకు ఉచిత అంబులెన్సు సేవలు ప్రశంసనీయమన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

## వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో టీటీడీ చైర్మన్ తనిఖీలు

తిరుమల, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): శ్రీవారి దర్శనార్థం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. రద్దీ పెరిగిన క్రమంలో నారాయణగిరిలోని షెడ్లు, క్యూలైన్లు, కంపార్టుమెంట్లను తనిఖీ చేసి భక్తుల సౌకర్యాలపై ఆరా తీశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.




## ఘాట్‌లో అదుపుతప్పిన టెంపో

● భక్తులు సురక్షితం



తిరుమల, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): తిరుమల మొదటి ఘాట్‌రోడ్డులో శనివారం టెంపో అదుపుతప్పి చెట్టును ఢీకొంది. కర్ణాటకకు చెందిన ఓ భక్తబృందం శ్రీవారి దర్శనం ముగించుకుని టెంపో వాహనంలో శనివారం రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. 14వ మలుపువద్ద వాహనంఅదుపుతప్పి ఎడమవైపునున్న చిన్నపాటి గట్టును దాటి చెట్టును ఢీకొంది. అదృష్టవశాత్తు వాహనంలోని ప్రయాణికులందరు చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. బ్రేక్ ఫెయిల్ కావడంతో ప్రమాదం జరిగిందని డ్రైవర్ తెలిపాడు.

## ఉపాధ్యాయుడికి సన్మానం

పాకాల, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఓబులశెట్టివారిపల్లె జడ్పీహైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు సుబ్రమణ్యంశెట్టిని ఘనంగా సన్మానించారు. మేలో ఆయన రిటైర్మెంట్‌ను పురస్కరించుకొని పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈవో బాబ్జీ, ప్రధానోపాధ్యాయుడు కుమార్‌రెడ్డి, సహ ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. మండలంలో వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుడుగా ఆయన చేసిన విద్యాబోధన మరువరాదని కొనియాడారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బాలాజీ, అముద, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందన

ఎర్రావారిపాలెం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఇంటర్‌మీడియట్ ఫలితాల్లో మండల టాపర్లు నిలిచిన ఇద్దరు విద్యార్థులను జిల్లా బాలిక, బాలల సంరక్షణాధికారి పుష్ప శనివారం అభినందించారు. ఎర్రావారిపాలెం కేజీబీవీ కళాశాలలో ఇంటర్‌లో భువనేశ్వరి, మౌనికలు 939 మార్కులతో ప్రతిభ చాటుకున్నారు. వీరిని ఆమె అభినందిస్తూ కేజీబీవీలో 40 ఇంటర్ సీట్లకు 120 ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం ఇక్కడ ప్రవేశాలకున్న డిమాండ్‌ను తెలుపుతోందన్నారు. 6వ తరగతిలోని 40 సీట్లకు 108 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు.




జన్మదిన శుభాకాంక్షలు
స్వర్ణాంధ్ర సృష్టికర్త, మన ప్రియతమ నాయకులు,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో మీరు ఇలాంటి
జన్మదిన వేడుకలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,
సుఖసంతోషాలతో జరుపుకోవాలని మనసారా
కోరుకుంటూ ...
ఈశ్వర్ రెడ్డి
తిరుపతి రూరల్ మండల
తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు
అమిలినేని మధు
TNTUC రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ
Ex-MPTC
వై. శ్రీధర్ నాయుడు
మాజీ సర్పంచ్, చెర్లోపల్లి
టి.డి.పి. సీనియర్ నాయకులు
సి. మధుశేఖర్
చిత్తూరు పార్లమెంటరీ
వాణిజ్యవిభాగం వైస్ ప్రెసిడెంట్
టి. భానుప్రతాప్ రెడ్డి
చిత్తూరు పార్లమెంటరీ
సెక్రటరీ
పేరూరు శ్రీనివాసులు
రాష్ట్ర బి.సి. సెల్ సెక్రటరీ



ABN ఆంధ్రజ్యోతి & irms
సంయుక్త నిర్వహణలో
ప్రవేశం ఉచితం
అందరూ ఆహ్వానితులే
ఎడ్యుకేషన్ ఎక్స్‌పో - 2025
స్థలం : PLR కన్వెన్షన్ సెంటర్, AIR బైపాస్ రోడ్డు, తిరుపతి
తేది : 20 ఏప్రిల్ 2025 సమయం : ఉ॥ 10.30 నుండి రా॥ 07.00 వరకు
నేడే ఆఖరి రోజు
ఇంటర్మీడియట్ లేదా ప్రీ డిగ్రీ తర్వాత ఏమి చేయాలి ?
దక్షిణ భారతదేశంలోని
30 ఉత్తమ విశ్వవిద్యాలయాలు
మరియు కళాశాలలు పాల్గొంటాయి.
ఎక్స్‌పోను సందర్శించండి స్పాట్ అడ్మిషన్ పొందండి
ఉత్తమ ఇంజనీరింగ్ కళాశాలలు, ఆర్ట్స్ & సైన్స్,
విమానయాన కళాశాలలు, హోటల్ మేనేజ్‌మెంట్,
బిజినెస్ స్కూల్స్ విదేశీ విద్యా సలహాదారులు
ఈవెంట్‌లో ఈ క్రింది విద్యాసంస్థలు పాల్గొననున్నాయి
Presenting Sponsor
The Apollo University
A division of AHERF
Associate Sponsor
rit RAJALAKSHMI INSTITUTE OF TECHNOLOGY
BELIEVE IN THE POSSIBILITIES
Co - Sponsor
SRM RAMAPURAM
IIT Madras B.S. DEGREE
ACHARYA
AKASH
ANURAG UNIVERSITY
VELS
B.E.S.T
Marwadi University
TAKSHASHILA UNIVERSITY
Chettinad Institute of Technology
CMR UNIVERSITY
GRT GROUP OF EDUCATIONAL INSTITUTIONS
KINGS
NITTE
NMIMS
UNIVERSITY OF PEACE
planet FINANCE BUSINESS SCHOOL
Medico Abroad Consultants
PRESIDENCY UNIVERSITY
SRINIVASA ACADEMY
Bharath
ACADEMY
AMITY
UIPS
వివరాలకు : 98847 26491, 7010149377, 9985410347, 8019322999



75th BIRTHDAY
Happy Birthday to
NARA CHANDRA BABU
NAIDU GARU
HON'BLE CHIEF MINISTER OF ANDHRA PRADESH
శ్రీ పులివర్తి నాని గారు
శాసనసభ్యులు, చంద్రగిరి
తెలుగుదేశం పార్టీ,
చంద్రగిరి నియోజకవర్గం

## 1989కి ముందు

అడవుల్లో అవస్థల దారులు.. పల్లెలకు ఎద్దుల బండి బాటల వంటి డొంక దారులు.. నియోజకవర్గం మొత్తం రెండే రెండు హైస్కూళ్లు.. ఒక్కటే జూనియర్ కాలేజీ. ఆపై చదవాలంటే కర్ణాటకకు పరుగులు.. సజ్జ, రాగి సంగటే ఆహారం. వస్తు మార్పిడితోనే వ్యాపారం. ఆరెంపీలదే వైద్యం.. ఏ ఉద్యోగికైనా కుప్పం ఒక పనిష్మెంట్ ప్రాంతం.

...చంద్రబాబు తన రాజకీయ కార్యక్షేత్రంగా కుప్పం ప్రాంతాన్ని ఎంచుకునే నాటికి ఉన్న పరిస్థితి ఇది.





## చంద్రబాబు వచ్చాక

ఎటునుంచి ఎటు వెళ్లాల్సి వచ్చినా సిమెంటు రోడ్లు.. ద్రావిడ విశ్వవిద్యాలయం, వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలు, ప్రతి గ్రామంలో బడులు.. అత్యాధునిక వ్యవసాయ పద్ధతులతో లాభసాటిగా మారిన వ్యవసాయం.. బేకరీలు, హోటళ్లు.. కుప్పంలో ఆగి కదిలే రైళ్లు.. రెక్కలు విప్పుకోబోతున్న విమానాశ్రయం.. చల్లని ఈ ప్రాంతం ఇప్పుడు ఉద్యోగులకు స్వర్గధామం.

... ఇప్పటికి 8 సార్లు కుప్పం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన నారా చంద్రబాబు నాయుడు చేసి చూపిన అభివృద్ధి ఇది.




























# కుప్పం 75 ఏళ్ల చంద్రుడు

కుప్పం ఆంధ్రజ్యోతి

### వ్యవసాయ విప్లవం

ఒకప్పుడు కుప్పం ప్రాంతంలో వర్షాధార వ్యవసాయమే సాగేది. సామలు, రాగులు లాంటి మెట్ట పంటలు వేసి ఆకాశంవైపు చూసేవారు రైతులు. వానలు కురిస్తే సరి, లేదంటే అప్పుల్లో మునిగిపోయేవారు. ఇటువంటి చోట.. ఇజ్రాయిల్ టెక్నాలజీతో వ్యవసాయంలో విప్లవం తీసుకొచ్చారు చంద్రబాబు. రామకుప్పం మండలం చెల్దిగానిపల్లె ఈ ప్రయోగాలకు వేదిక అయ్యింది. తక్కువ నీటితో అత్యధిక దిగుబడి సాధించడం ఇజ్రాయిల్ టెక్నాలజీతో సాధ్యం. సంప్రదాయ సాగుకే అలవాటు పడిన అప్పటి రైతులు తొలిరోజుల్లో ఆధునిక సాంకేతికతకు మొగ్గు చూపలేదు. ఫలితాలు చూశాక ఇప్పుడు ప్రతి రైతూ బిందు, తుంపర్ల సేద్యమే చేస్తున్నాడు. గ్రీన్ హౌస్‌లు ఏర్పాటు చేసుకున్నారు. ఇండో ఇజ్రాయిల్ భాగస్వామ్యంతో 22.8 ఎకరాల స్థలంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ, కూరగాయలు, పూలు)ను 2019లో రూ.9 కోట్ల వ్యయంతో కుప్పంలో ఏర్పాటు చేశారు.ఇక్కడ 19పాలీ హౌస్‌లు, ఒక ఫారం పాండ్, రెండు నీటి నిల్వ బ్యాంకులతోపాటు కోల్డ్ స్టోరేజీ రూము,విషింగ్/గ్రేడింగ్ యంత్రాలున్నాయి. ఉద్యాన రైతులకు ఎంతో ఉపయోగపడుతున్న సీవోఈకి గతేడాది ప్రతిష్ఠాత్మకమైన స్కోచ్ అవార్డు లభించింది.ఇక చెల్దిగానిపల్లె, కమతమూరు గ్రామాలలో ఉద్యాన రైతు సంఘాలను ఏర్పాటు చేసి రోజాలు, చేమంతులు, క్యాప్సికం, క్యాబేజీ, బీన్స్ రైతులనుంచి సేకరించి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసి లాభాలు గడిస్తున్నారు.తిరుమల ఆలయానికి సైతం పూలు, కూరగాయలు ఇక్కడినుంచి సరఫరా అవుతున్నాయి. కుప్పానికి పట్టుగూళ్ల మార్కెట్టు కూడా వచ్చింది.శాంతిపురం మండలం నక్కనపల్లెలో రైతు లు పట్టు ఉత్పత్తిలో రాష్ట్రస్థాయి అవార్డులు కూడా పొందారు. నియోజకవర్గవ్యాప్తంగా నెలకు 150మెట్రిక్ టన్నుల బైవోల్టిన్ పట్టు గూళ్లు ఉత్పత్తవుతున్నాయి.

### హంద్రీనీవాతో కృష్ణా నీళ్లు

ఈ ప్రాంతంలో ఒకప్పుడు చిన్నపాటి నీటి కుంటలు, చెరువులు తప్ప మరో సాగునీటి వ్యవస్థ లేదు. పాలారు నది నియోజకవర్గంలోనే ప్రవహిస్తున్నా వర్షాకాలంతో తప్ప ఎప్పుడూ నీళ్లుండేవి కావు. చంద్రబాబు సీఎం అయ్యాక పాలారు నదిపై చెక్ డ్యామ్‌లు నిర్మించారు. 2014-2019 నడుమ రూ.575 కోట్ల అంచనా వ్యయంతో హంద్రీ-నీవా కుప్పం బ్రాంచి కెనాల్ పనులకు శ్రీకారం చుట్టారు. 2019కి ముందే సుమారు 80 శాతం పనులు పూర్తయ్యాయి.అయితే మధ్యలో వైసీపీ అధికారంలోకి రావడంతో కాలువ పనులు దాదాపు ఆగిపోయాయి. మళ్లీ 2024లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాలువ లైనింగ్ పనులకు 97.7 కోట్లు మంజూరయ్యాయి. రామకుప్పం మండల పరిధిలో ఈ పనులు ప్రస్తుతం వేగవంతంగా సాగుతున్నాయి.ఈ కాలువ పూర్తయితే పలమనేరు-కుప్పం నియోజకవర్గాల పరిధిలోని 8 మండలాల్లో 110 చెరువులకు నీళ్లు చేరి, 6300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందుతుంది. అలాగే తాగునీటి సమస్య కూడా చాలా వరకు పరిష్కారమవుతుంది. మరోవైపు పాలారు మీద ఇప్పటికే ఉన్న చెక్ డ్యామ్‌ల పునరుద్ధరణకు కూడా నిధులు మంజూరయ్యాయి.

### చదువుల కుప్పం ఆరోగ్యానికి భరోసా

ఒకప్పుడు కుప్పంలో, రామకుప్పం మండలం బందార్లపల్లెలో మాత్రమే జడ్పీ ఉన్నత పాఠశాలలు నడిచేవి. కుప్పంలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉండేది. డిగ్రీ చదవాలంటే కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్‌కి వెళ్లాల్సిన పరిస్థితి. ఇక వైద్యం విషయానికి వస్తే కుప్పంలో ఆస్పత్రి ఉండేది కానీ, వైద్య సదుపాయాలు అంతంతమాత్రమే. ఆర్ఎంపీలు చేసే అరకొర వైద్యమే ప్రజలకు దిక్కు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత కుప్పం ప్రభుత్వాస్పత్రి అత్యాధునిక వైద్య సదుపాయాలతో కూడిన వంద పడకల ఆస్పత్రిగా మారింది. ప్రైవేటు యాజమాన్యంలో కార్పొరేట్ స్థాయిలో పీఈఎస్ వైద్య కళాశాల, ఆస్పత్రి ఏర్పాటయ్యాయి. మరోవైపు గ్రామానికి ఒకటిరెండు పాఠశాలలు స్థాపించారు. ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలలు ఇబ్బడిముబ్బడిగా వెలిశాయి. కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ప్రైవేటు యాజమాన్యంలో ఏర్పాటై సాంకేతిక విద్యను మప్పుతోంది. తాజాగా కుప్పం మండలం బైరుగానిపల్లెలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించారు.

### బంగారు బాటలు

డొంక దారులు, బండి బాటలు.. ఇవే రహదారులంటే ఒకప్పుడు కుప్పంలో. చుట్టూ అడవి, మధ్యలో పల్లెలు, ఒక పల్లెనుంచి మరో పల్లెకు నడకదారులు. క్రూర మృగాల భయం. పలమనేరు నుంచి కుప్పం మీదుగా తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరికి ఒకేఒక సింగిల్ రోడ్డు. కుప్పం నడిబొడ్డున రైల్వే గేటు. దానికి ఇటూఇటూ బారులుతీరి నిలిచిపోయే వాహనాలు. తీవ్రమైన ట్రాఫిక్ సమస్య. చంద్రబాబు వచ్చాక ఫ్లై వోవర్ వచ్చింది. ట్రాఫిక్ సమస్య తగ్గింది. పలమనేరు-కృష్ణగిరి మధ్య రహదారి నాలుగు లేన్లుగా మారుతోంది. ప్రతి గ్రామానికి నాలుగు వైపులనుంచీ తారు, సిమెంటు రోడ్లు. ఎటునుంచి ఎటు వెళ్లాలన్నా సాఫీగా సాగే ప్రయాణం. గ్రామగ్రామానా అంతర్గత సిమెంటు రోడ్లు, రక్షిత మంచినీటి సౌకర్యం. బెంగళూరు రాకపోకలు సాగించే ప్రతివొక్క ఎక్స్‌ప్రెస్ రైలు కుప్పంలో ఆగుతోంది. ఇక ఉద్యాన పంటల రవాణాకోసం అనుకున్న కార్గో ఎయిర్ పోర్టు, మరింత విస్తరించి డొమెస్టిక్ ఎయిర్ పోర్టుగా మారడానికి అంచనాలు తయారయ్యాయి. ఇప్పటికే స్థల సేకరణ పూర్తయింది.

### 'కడా'తో పక్కా అభివృద్ధి ప్రణాళిక

కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడా)తో నియోజకవర్గ పక్కా అభివృద్ధి ప్రణాళిక తయారవుతోంది. కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ నేతృత్వంలో జీరో పావర్టీ దిశగా కార్యకలాపాలు సాగుతున్నాయి.' ఎక్కా ఇళ్లకోసం నియోజకవర్గంలో 14,469 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రభుత్వానికి జాబితా పంపారు. సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్తు ప్రాజెక్టును కుప్పం మండలం నడిమూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇక్కడ ఇప్పటికే 75 శాతం సోలార్ విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా కనెక్షన్లు ఇస్తున్నారు. ఈ పథకాన్ని నియోజకవర్గం మొత్తం విస్తరించడానికి అవసరమైన కసరత్తు నడుస్తోంది.రాబోయే అయిదేళ్లలో కుప్పానికి పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు రానున్నాయి. దీని కోసం కడా ఇప్పటికే పునాది సిద్ధం చేసింది. ఆలీప్, మదర్ డెయిరీ, ఇ-రాయిస్, టెక్నాల్ ఎనర్జీ, కోవై క్లాసిక్ ఇండస్ట్రీస్, పౌ చెన్, అడిడాస్, యాసిక్స్, న్యూ బ్యాలెన్స్, సాలోమన్ అండ్ టిబర్ ల్యాండ్ తదితర కంపెనీలతో ఇప్పటికే ఎంఓయూలు కుదుర్చుకున్నారు.ఆయా కంపెనీలకు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో భూములను కేటాయించారు. ఇవిగాక ఈజీ మార్ట్, 1ఎం1బీల ద్వారా వ్యాపార, కెరీర్ గైడెన్స్ ఇస్తున్నారు. ఈ కంపెనీల ద్వారా సమీప భవిష్యత్తులో 30 వేల ఉద్యోగాలు కల్పించనున్నారు. మరోవైపు కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారీపై కసరత్తు నడుస్తోంది. సింగపూర్‌నుంచి వచ్చిన కన్సల్టెన్సీ ద్వారా సర్వే చేస్తున్నారు.యూజీడీ, అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ, వాటర్ పైపులైన్లతోపాటు సమగ్రమైన అభివృద్ధి రెండేళ్ల కాల వ్యవధిలో పూర్తవుతుందని అంచనా. ఆలీప్ ద్వారా మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రాజెక్టు సాగుతోంది.

క్రమశిక్షణకు, నిజాయితీకి మారు పేరుగా నిలిచిన పరిపాలనాదక్షుడు. ఎలాంటి సంక్షోభాలనైనా దీటుగా ఎదుర్కోగలిగే బహుముఖ ప్రజ్ఞాశాలి .. దశాబ్దాల ముందే అభివృద్ధిని పసిగట్టే విజనరీ.. 75 ఏళ్ల తన జీవితంలో సుమారు 47 ఏళ్లు ప్రజా జీవితానికే అంకితం చేసిన నాయకుడు..మన గడ్డ మీద పుట్టిన బిడ్డ. ఆయన రాజకీయ పాఠాలు నేర్చుకున్నది ఇక్కడే. తన వ్యూహ నైపుణ్యాలను నిరూపించుకున్నదీ ఈ నేలమీదే. చిత్తూరు ఉమ్మడి జిల్లా కేంద్రంగా నడిచిన నారా చంద్రబాబు నాయుడు అడుగుల విశేషాలు ఇవి.. నేడు 75వ పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా ఆంధ్రజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం...

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి

# దటీజ్ చంద్రబాబు..!

- సంక్షోభాలనే అవకాశాలుగా మార్చుకున్న మేరునగధీరుడు
- తొలి రాజకీయ అడుగులు జిల్లాలోనే

### తొలి అడుగులోనే ఢీ అంటే ఢీ

కాంగ్రెస్ పార్టీలో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన చంద్రబాబు మంత్రివర్గంలో కూడా చోటు దక్కించుకున్నారు. కాంగ్రెస్ వర్గ రాజకీయాల్లో వేగంగా పట్టు పెంచుకున్నారు. అప్పటికే జిల్లా కాంగ్రెస్‌లో పాతుకుపోయిన నల్లారి అమరనాథరెడ్డి వంటి బలమైన నేతను ఢీకొన్నారు.ఆయన్ను ఎదుర్కొనేందుకు జిల్లాలో నాటి సీనియర్ నేతలైన మంత్రి సి.దాస్, రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్, పీలేరు ఎమ్మెల్యే మొఘల్ సైఫుల్లా బేగ్ వంటి నేతల మద్దతు తీసుకున్నారు. ఐదేళ్ళ స్వల్ప వ్యవధిలోనే జిల్లాలో బలమైన వర్గ నేతగా ఆవిర్భవించారు.

### జడ్పీ చైర్‌పర్సన్‌గా కుతూహలమ్మ ఎన్నిక

కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిన అభ్యర్థిని కాదని కుతూహలమ్మను జడ్పీ చైర్‌పర్సన్‌గా చేసిన సందర్భం.. చంద్రబాబు రాజకీయ వ్యూహ చతురతకు అద్దం పడుతుంది. చిత్తూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవి 1980లో ఎస్సీలకు రిజర్వయింది. కాంగ్రెస్ అధిష్ఠానం నగరి సమితి అధ్యక్షుడు దొరస్వామిని పార్టీ అధికారిక అభ్యర్థిగా ప్రకటించింది. ఈ నిర్ణయం వెనుక అప్పటి సీనియర్ మంత్రి నల్లారి అమరనాథరెడ్డి ఉన్నారని గ్రహించిన చంద్రబాబు తన వర్గం తరఫున అప్పటికి చిన్నగొట్టిగల్లులో ప్రభుత్వ వైద్యురాలిగా పనిచేస్తున్న గుమ్మడి కుతూహలమ్మను అభ్యర్థిగా రంగంలోకి దింపారు. గెలిపించుకోవడానికి కృషి చేశారు. మంత్రి దాసు (సత్యవేడు), పీలేరు, మదనపల్లె ఎమ్మెల్యేలు జీవీ చంద్రశేఖర రెడ్డి, గంగారపు వెంకటనారాయణ, వాయల్పాడు, బంగారుపాళ్యం, చిన్నగొట్టిగల్లు, పుంగనూరు, పలమనేరు సమితీల ప్రెసిడెంట్లు చింతల సురేంద్ర రెడ్డి, అరగొండ రాజారెడ్డి, బుడుగు భాస్కర రెడ్డి, రామకృష్ణారెడ్డి (అమరనాథ రెడ్డి తండ్రి), రామే గౌడ్‌లతో పాటు గల్లా అరుణకుమారి తండ్రి పాటూరు రాజగోపాల నాయుడు వంటివారు చంద్రబాబుకు మద్దతుగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన దొరస్వామికి మాత్రం చెంగల్రాయ నాయుడు, నల్లారి అమరనాథ రెడ్డి, అప్పట్లో సమితి ప్రెసిడెంట్‌గా ఉన్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి తదితరులు మద్దతు ఇచ్చారు. జడ్పీ ఎన్నిక సమయంలో కోఆప్షన్ మెంబర్‌గా కుతూహలమ్మను ప్రపోజ్ చేసి ఎన్నుకున్నారు. దీంతో ఆమెకు కూడా ఓటింగ్‌లో పాల్గొనే హక్కు వచ్చింది. ఓటు హక్కు కలిగిన మదనపల్లె ఎమ్మెల్యే వెంకటనారాయణరెడ్డి కేరళలోని ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో ఉన్నారు. ఆయనను చంద్రబాబు వ్యతిరేక వర్గం తమ క్యాంపులోకి తీసుకువెళ్లేందుకు ప్రయత్నించింది. విషయం తెలుసుకున్న చంద్రబాబు వెంకటనారాయణరెడ్డిని కేరళ నుంచి తీసుకొచ్చేశారు. ఒక్క ఓటు తేడాతో కుతూహలమ్మ జడ్పీ చైర్‌పర్సన్‌గా గెలిచారు. ఈ పరిణామం చంద్రబాబు రాజకీయ జీవితంలోనే ఒక మలుపుగా మారింది. దీనిపై అధిష్ఠానం సీరియస్ అయింది. చంద్రబాబుతో పాటు మంత్రి దాసు, రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మెన్ సైఫుల్లాబేగ్‌లను సస్పెండ్ చేసింది. అయితే కొన్నాళ్ల తర్వాత సస్పెన్షన్ ఎత్తేశారు.

### గురువు చంద్రబాబు

కుతూహలమ్మ నిత్యం చంద్రబాబుకు శిష్యురాలిగా చెప్పుకునేది. అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ అయ్యాక కూడా పబ్లిక్ మీటింగుల్లో నాకు గురువు చంద్రబాబే అని చెప్పుకునేవారు.

### టీడీపీలోకి ఇలా వచ్చారు

1978-83 మధ్యలో చంద్రగిరి నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా పనిచేసిన చంద్రబాబు 1983లో చంద్రగిరి నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి టీడీపీ అభ్యర్థి మేడసాని వెంకట్రామానాయుడు చేతిలో ఓటమి చెందారు. 1984లో ఎన్టీఆర్ వైద్యం కోసం అమెరికా వెళ్లినప్పుడు నాదెండ్ల భాస్కర రావు కాంగ్రెస్‌తో చేతులు కలిపి అడ్డదారిలో అధికారాన్ని చేజిక్కించుకున్నాడు. అప్పటికే భువనేశ్వరిని పెళ్లి చేసుకుని ఎన్టీఆర్ అల్లుడిగా ఉన్న చంద్రబాబు, ఆ ఉపద్రవాన్ని తిప్పికొట్టడానికి రంగప్రవేశం చేశారు. ఎమ్మెల్యేలందర్నీ మైసూరులో క్యాంపు నిర్వహించి బలప్రదర్శన చేసి నెల రోజుల్లోనే మళ్లీ ఎన్టీఆర్‌ను సీఎం చేశారు. దీంతో ఎన్టీఆర్ ఆయనకు పార్టీ ప్రధాన కార్యదర్శి పగ్గాలను అప్పగించారు. అలా చంద్రబాబు అప్పటి నుంచి టీడీపీలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. ఆ తర్వాత కొన్నాళ్లు కర్షక పరిషత్ చైర్మన్‌గా కూడా పనిచేశారు.

### జిల్లాలో ఎదురులేని నేతగా

చంద్రబాబు టీడీపీ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ పార్టీ మీదే ఎక్కువగా ఫోకస్ చేసేవారు. నియోజకవర్గాల వారీ సమావేశాలను ఆయా ప్రాంతాల్లో కింద కూర్చొని మరీ నిర్వహించేవారు. చిత్తూరు- పుత్తూరు రోడ్డులోని ఆర్‌ఎల్‌ఎస్ కళ్యాణమండపానికి ఎదురుగా ఉన్న మామిడి తోటలో ఎన్నోసార్లు కింద కూర్చొని సమావేశమయ్యేవారు. మండల పార్టీ ప్రెసిడెంట్లను కూడా పేరు పెట్టి పిలిచేంత పట్టును పెంచుకున్నారు.సంస్థాగతంగా పార్టీపై పట్టు పెంచుకున్న చంద్రబాబు 1985 ఎన్నికల నుంచీ జిల్లాలో ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపు విషయంలో ప్రభావం చూపుతూ వచ్చారు. తన మద్దతుదారులకు టికెట్లు ఇప్పించడంతో పాటు వారి గెలుపుపై కూడా వ్యక్తిగత శ్రద్ధ చూపించారు. పార్టీలో అసంతృప్తులను,అసమ్మతి వర్గీయులను బుజ్జగించడం,సర్దుబాట్లు చేయడం, అభ్యర్థులకు పార్టీ ఇచ్చే ఆర్థిక సాయానికి తోడు వ్యక్తిగతంగా సాయం చేయడం వంటి చర్యలతో ఎమ్మెల్యేలు నైతికంగా చంద్రబాబు వైపు మొగ్గు చూపడం మొదలైంది. అలా జిల్లాలో పూర్తిస్థాయి పట్టు సాధించారు. ఆ క్రమంలో మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమ నాయుడు వంటి బలమైన నేతలు తొలుత చంద్రబాబును వ్యతిరేకించినా తర్వాత చంద్రబాబుతో కలసిపోయి ఆయన వెన్నంటి నడిచారు. దీంతో జిల్లా టీడీపీలో చంద్రబాబుకు ఎదురే లేకుండా పోయింది.



### ఏఎస్ మనోహర్ ఎన్నిక కోసం

1994లో ఎన్నికల్లో 15 స్థానాలకు గానూ చిత్తూరు మినహా 14 చోట్ల టీడీపీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచారు. చిత్తూరులో మాత్రం టీడీపీ అభ్యర్థి ఏఎస్ మనోహర్ పోటీ చేసి ఓడిపోయారు. 1995లో వచ్చిన మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ అధిష్ఠానం ఏఎస్ మనోహర్‌ను చైర్మన్ అభ్యర్థిగా ఎంపిక చేసింది. మొత్తం 35 వార్డులుండగా.. జిల్లాలోని 14 మంది ఎమ్మెల్యేలు చిత్తూరులో మకాం వేశారు. చంద్రబాబు ఆధ్వర్యంలో ఒక్కో ఎమ్మెల్యేకి రెండు వార్డుల ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. ఫైనాన్స్ మినిస్టర్ హోదాలో ఉండి చంద్రబాబు చిత్తూరులోనే మకాం వేసి ఏఎస్ మనోహర్‌ను గెలిపించుకున్నారు. జ్యోతినాథ్ కాంగ్రెస్ తరఫున, సీకే లావణ్య స్వతంత్రంగా పోటీ చేసి ఏఎస్ మనోహర్ చేతిలో ఓడిపోయారు.

## జూన్ 6న బీసీల ఆత్మగౌరవ సభ



మీడియాతో మాట్లాడుతున్న శంకరరావు

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): బీసీల హక్కుల సాధన కోసం తిరుపతి వేదికగా జూన్ 6న బీసీల ఆత్మగౌరవ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు ప్రకటించారు. శనివారం స్థానిక ఓ ప్రైవేటు హోటల్లో బీసీ నాయకులతో నిర్వహించిన బహిరంగ సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజుగౌడ్, ఆల్మైన్‌రాజు, క్రాంతికుమార్, నంజుండప్ప, రెడ్డెప్ప, మధుసూదన్ పాల్గొన్నారు.

## జనవాణికి 36 వినతులు



అర్జీలు స్వీకరిస్తున్న జనసేన నాయకులు

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి 36వినతులు వచ్చాయి. మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి 19,రెవెన్యూ, విద్యుత్‌శాఖకు నాలుగు చొప్పున, టీటీడీ 2, పోలీసు 3, ఆర్టీసీకి ఒకటి, మరో మూడు వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, నగరాధ్యక్షులు రాజారెడ్డి, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ అమరయ్య, డీఈ భవాని, విద్యుత్‌శాఖ ఏఈ ఉమాపతి, కార్పొరేటర్లు ఎస్‌కెబాబు, సుభాషిణి పాల్గొన్నారు.

## అత్యుత్తమ అధ్యాపకులు ఆచార్య సర్వోత్తమరావు



సర్వోత్తమరావును సన్మానిస్తున్న వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): అత్యుత్తమ అధ్యాపకులుగా ఆచార్య సర్వోత్తమరావు గుర్తింపు పొందారని పలువురు వక్తలు కొనియాడారు. ఎస్వీయూ తెలుగు విభాగంలో 25 ఏళ్ల క్రితం ఉద్యోగ విరమణ పొందిన ఆచార్య కె.సర్వోత్తమరావు సన్మాన సభ శనివారం ఎస్వీయూలోని ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో నిర్వహించారు. తెలుగు విభాగం - విశ్వశ్రీ సాహిత్య సమాఖ్య సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. పలువురు అధికారులు, అధ్యా పకులు, విద్యార్థులు, రచయితలు శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో సత్క రించారు. ఎస్వీయూ వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతి నాయుడు, మాజీ వీసీ మురళి, తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్. రాజేశ్వరమ్మ, విశ్వశ్రీ సాహిత్య సమాఖ్య అధ్యక్షులు ఆచార్య గార్లపాటి దామోదరనాయుడు ప్రసంగించారు.

# స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



కలెక్టరేట్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డీఆర్వో నరసింహులు అన్నారు. కలెక్టరేట్ కార్యాల యంలో పలుశాఖల అధికారులు, సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. డీఆర్వో నరసింహులు మాట్లాడుతూ ఈ నెల ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ అనే అంశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అన్ని కార్యాలయాల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, చెత్త, ఇతర వ్యర్థాలను రీసైక్లింగ్ చేయాలని సూచించారు.



ఈ-వ్యర్థాలతో టాస్క్‌ఫోర్సు సిబ్బంది

మంగళం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): తిరుపతి టాస్క్‌ఫోర్సు కార్యాలయ ఆవరణంలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా టాస్క్‌ఫోర్సు సిబ్బంది ఈ-వ్యర్థాలు, చెత్త సేకరణ చేపట్టారు. సిబ్బంది పలు విభాగాల్లోని ఈ-వ్యర్థాలను సేకరించారు. అలాగే పరిసర ప్రాంతాల్లోని పిచ్చిమొక్కలు, వ్యర్థాలను తొలగించి శుభ్రం చేశారు. ఈ-వ్యర్థాలను త్వరలోనే రీసైక్లింగ్ చేస్తామని టాస్క్‌ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాయిగిరిధర్, ఎసీఎఫ్ శ్రీనివాస్, ఎఫ్ఆర్వో మురళీకృష్ణ, ఆర్ఎస్ఐలు విశ్వనాథ్, లింగాధర్ పాల్గొన్నారు.



పిచ్చి మొక్కలు తొలగిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): పోలీసు స్టేషన్లు దేవాలయాలతో సమానమని ఎస్పీ హర్షవర్ధన రాజు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లు శుభ్రం చేశారు. పోలీసు రిజర్వు గ్రౌండులో పోలీసులు, సిబ్బందితో కలసి ఎస్పీ పరిసరాలను శుభ్రం చేశారు. ప్రతిజ్ఞ చేయించారు. అన్ని సబ్ డివిజన్ కార్యాలయాలు, సర్కిల్ కార్యాలయాలు, స్టేషన్లలో పనికిరాని వస్తువులను తీసివేసి శుభ్రపరిచారు. రిజర్వు ఏఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య

తిరుపతి(నేరవిభాగం) ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం కొర్లగుంట మారుతి నగర్‌లో చోటుచేసుకుంది. ఎస్ఐ ఈస్ట్ ఎస్ఐ మహేష్ కథనం మేరకు.. కదిరికి చెందిన నితీష్, మదనపల్లికి చెందిన భవ్యశ్రీ దంపతులు. వీరికి 14 నెలల కుమార్తె ఉంది. వీరి మధ్య కొంత కాలంగా మనస్పర్థలు ఉన్నాయి. నితీష్ తిరుపతిలోని ఓ ప్రొవిజన్ షాపులో గుమస్తాగా పనిచేస్తున్నాడు. దంపతుల మధ్య నెలకొన్న మనస్పర్థలతో జీవితంపై విరక్తి చెంది శనివారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని రుయాకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్వీయూలో స్వచ్ఛాంధ్ర

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఎస్వీ యూనివర్సిటీలో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సెంట్రల్ లైబ్రరీ డైరెక్టర్ ప్రొఫెసర్ సురేంద్రబాబు నేతృత్వంలో ఈ కార్యక్రమం సాగింది. ఇందులో వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, విద్యార్థులు, ఉద్యోగులు పరిసరాలను శుభ్రం చేశారు. సెంట్రల్ లైబ్రరీ పరిసరాలు శుభ్రం అయ్యాయి.

## నమ్మించి నగలు కాజేశాడు

- కారు డ్రైవర్ అరెస్టు
- 82 గ్రాముల బంగారు నగలు స్వాధీనం




నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

తిరుపతి(నేరవిభాగం) ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): నమ్మకంగా ఉంటూ యజమాని బంగారు ఆభరణాలు చోరీచేసిన కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతి రూరల్ సీఐ చిన్నగోవిందు కథనం మేరకు... తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల పంచాయతీ బ్యాంకు కాలనీలో నివాసమున్న కిరణ్‌కుమార్ టీచర్‌గా పనిచేస్తున్న అతని భార్య ఇద్దరూ కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఇద్దరూ డయాలసిస్ చేసుకుంటున్నారు. చిత్తూరుకు చెందిన దినేష్‌ను కారు డ్రైవర్‌గా నియమించుకున్నారు. గత ఏడాది డిసెంబరులో బెడ్ రూములోని బీరువాలో దాచి వుంచిన 86 గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో కిరణ్‌కుమార్ పోలీ సులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో శనివారం ఎస్ఐ షేక్షావలి రామానుజపల్లి చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా దినేష్ కనిపించడంతో అతడిని పట్టుకున్నారు. అతడి నుంచి 82 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ షేక్షావలిని, సిబ్బందిని డీఎస్పీ ప్రసాద్ అభినందించారు.

## నేడు ఎస్వీయూలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఎస్వీ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఎస్వీయూనివర్సిటీలో ఘనంగా నిర్వహించనున్నారు. యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఉదయం 10 గంటలకు సెనేట్ హాహాల్లో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది.

## తెలుగు యువత ఆధ్వర్యంలో నేడు హోమం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): సీఎం నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా తెలుగు యువత ఆధ్వర్యంలో ఆదివారం హోమం నిర్వహించనున్నారు. ఎల్ ఎస్ నగర్‌లోని భ్రమరాంబిక - శివాలయంలో గణపతి హోమం, ఆయుష్మ హోమం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. ఇందులో టీడీపీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్ తెలిపారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

తిరుపతి(కల్చరల్), ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. తిరుపతిలోని షాదీ మహల్‌లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇందులో పలు తీర్మానాలు చేశారు. లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదికను ఏర్పాటు చేసి, జిల్లా కన్వీనర్‌గా పి.అంజయ్యను ఎంపిక చేశారు. 21న ఉదయం కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన, కలెక్టర్‌కు వినతిపత్రం అందించాలని, మే నెలలో అన్ని రాజకీయ పార్టీలతో సదస్సు నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కందారపు మురళి, వందవాసి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యార్లపల్లి గోపి, దళిత నాయకులు గోవిందయ్య, సీపీఐ (ఎంఎల్) వెంకటరత్నం, లోకేశ్వర్‌రెడ్డి, ముస్లిం మతపెద్దలు మొహమ్మద్ ఇషాక్, ఏటీకే మాలిక్, ఇమ్రాన్ బాషా, రఫీ, మహ్మద్ షఫీ ఖాద్రి, జాఫర్ పులి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృత సాహిత్యంలోని విలువలు

## ఈ తరానికి అందించాలి



ప్రారంభోత్సవంలో ఎస్పీ హర్షవర్ధనరాజు, వీసీ కృష్ణమూర్తి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మన దేశంలో ఎంతో ప్రాచీన చరిత్ర కల్గిన సంస్కృత భాషా సాహిత్యాల్లోని మంచి విలువలను ఈ తరానికి అందించవలసిన అవసరం ఉందని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పేర్కొ న్నారు. సంస్కృత యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన స్ఫూర్తి సంగమం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంస్కృత భాష మన దేశానికే గర్వకారణమన్నారు. సంస్కృత వర్సిటీ వీసీ కృష్ణమూర్తి మాట్లాడుతూ సంస్కృత భాష బోధన, పరిశోధన, విస్తరణలో సంస్కృత వర్సిటీ ఎంతగానో కృషి చేస్తోందన్నారు. సంస్కృత భారతి అధ్యక్ష, కార్యదర్శులు గోపబంధుమిశ్రా, సత్యనారాయణభట్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా క్షేత్ర స్థాయికి సంస్కృత భాషను అందించేందుకు అంకిత భావంతో కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నందనరావు, సీతారాంశర్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుమలలో శరబయ్య పీఠం ఏర్పాటు చేయాలి

తిరుపతి(ఎంఆర్‌పల్లె), ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారు మొదటి దర్శన భాగ్యం కల్పించిన సన్నిధి గొల్ల శరబయ్య యాదవ్ విగ్రహాన్ని, శరబయ్య పీఠం తిరుమలలో ఏర్పాటు చేయాలని వాసుదేవ యాదవ సేవా సంఘం నాయకులు కోరారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సన్నిధి కిషోర్‌యాదవ్, కార్యదర్శి హేమంత్‌కుమార్‌యాదవ్, కోశాధికారి రామచంద్ర యాదవ్, ఉపాధ్యక్షులు కట్టా జయరాంయాదవ్, ఉల్లిపాయల మునిమేఘనాథం, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం యాదవ్, రమేష్ యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, భరణియాదవ్, లక్ష్మాయాదవ్ పాల్గొన్నారు.

## నవీన్ కుటుంబానికి పరామర్శ

తిరుపతి(జీవకోన), ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): బీజేపీ నేత నవీన్‌కుమార్‌రెడ్డి కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మధుకర్ శనివారం పరామర్శించారు. ఇటీవల నవీన్ మాతృమూర్తి అకాల మరణం చెందిన విషయం విదితమే. ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.





## శ్రీ పరకాల మఠం వారి భూములు సర్వే. నెం. 145, 147/1 అవిలాల గ్రామంపై ప్రకటన

1. గౌరవ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మైసూరు in O.S. No. **455 of 2004** వారు **20.04.2016** తీర్పు మేరకు **ఎన్. నరసింహారెడ్డి** శ్రీ పరకాల మఠం వారి వద్ద నుండి 30.11.1988న తీసుకొన్న రిజిష్టర్డ్ G.P.A. చెల్లనిదిగా తీర్మానించి, పరకాల మఠానికి ఎటువంటి ప్రతిఫలము లేకుండా, తప్పుడు మరియు ఫోర్జరి రసీదులు సృష్టించినట్లుగా తీర్పు చెప్పియున్నారు.
2. గౌరవ I V A.D.J. కోర్టు, **మైసూరు RA 593 of 2016** వారు 06.04.2024 తీర్పు మేరకు సదరు O.S. No. 455 of 2004 దావా GPA కు మాత్రం సంబంధించినదని, ఆస్తులకు సంబంధం లేదని తెలిపియున్నారు. కాని ఎన్. నరసింహారెడ్డి, శ్రీ పరకాల మఠంని Fraud & Misrepresentation విషయంగా RA 593/2016 తీర్పు తేది. 06.04.2024 Appeal Allow చేసినారు. ఎన్. నరసింహారెడ్డికి ఆస్తి పైన ఎటువంటి Declaration of Title and Permanent Injunction ఉత్తర్వులు ఇవ్వబడలేదు. సదరు Appeal లో ఎటువంటి **ఆస్తి / షెడ్యూలు** పొందుపరచలేదు. ప్రస్తుతము 2nd Appeal **RSA 1237 of 2024** గౌరవ High Court, Karnataka, Bangalore పెండింగ్‌లో ఉంది.
3. **30.11.1988 ఎన్. నరసింహారెడ్డి** పొందిన తప్పుడు GPA శ్రీ పరకాల మఠం స్వామిజీ ఆయన జీవితకాలంలోనే **08.01.1990** రిజిష్టరు రద్దు పత్రము మేరకు మైసూరు సబ్-రిజిస్ట్రార్ ఆఫీసులో డాక్యుమెంటు నెం. 1046 / 1990 రద్దు పరచియున్నారు. సదరు స్వామిజీ **23.07.1992** గతించినారు. కావున **08.01.1990** నాటికి సదరు తప్పుడు GPA తేది. **30.11.1988** రద్దు కాబడి **ఎన్. నరసింహారెడ్డికి** ఎటువంటి **హక్కు** బాధ్యత అమలులో లేదు.
4. **30.11.1988** తప్పుడు GPA 08.01.1990 తేదిన రద్దు చేసేనాటికి సర్వే.నెం. 147/1 Ac. 8.00 తప్పుడు వివరాలతో **ఎన్.నరసింహారెడ్డి** అతని భార్య, కుమారుడు మరియు పార్టనర్స్ పేరిట తప్పుడు రిజిష్టర్డ్ పత్రాలు కాబడినది. సదరు తప్పుడు పత్రాలు మేరకు ఎన్. నరసింహారెడ్డి, భార్య, కుమారుడు వగైరాలు O.S. No. 51 of 1990 Batch Suits - Declaration of Title & Permanent Injunction కొరకు దాఖలు పరచినారు. అన్ని దావాలను జిల్లా కోర్టు మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు (SA 1093 of 2007 Batch) Dismissed కాబడి వారికి ఎటువంటి హక్కు స్వాధీనము లేనట్టుగా వారికి వ్యతిరేకంగా తీర్పులు కాబడియున్నది.
5. **Endowment Commissioner** హైదరాబాద్ వారి ఉత్తర్వులు Rc.No. M3/ 11529/ 95, Dt: **26.06.1997** మేరకు మరియు ఎండోమెంటు చట్టం మేరకు **23.04.1999 రిజిష్టర్డ్ భాగపరిష్కార పత్రము** డాక్యుమెంటు నెం. 2656 / 1999 సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు, తిరుపతి నందు రిజిష్టర్డ్ కాబడియున్నది. (**శ్రీ స్వామి హథీరాంజీ మఠం** తిరుపతి, **శ్రీ పరకాల మఠం**, మైసూరు మరియు **మానికొండ కుప్పస్వామి నాయుడు, మానికొండ చక్రధర్ చౌదరి** కుటుంబ సభ్యులు)
   ఈ తేది వరకు ఎన్. నరసింహారెడ్డి వగైరాలు రిజిష్టర్డ్ రద్దు పత్రం తేది: **08.01.1990** Doc.No. 1046/1990- సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు మైసూరు మరియు రిజిష్టర్డ్ భాగపరిస్కార పత్రము తేది. **23.04.1999** - Doc.No.2656/1999 - సబ్ రిజిష్టార్ ఆఫీస్, తిరుపతి, ఎక్కడా ప్రశ్నించడము గాని లేక రద్దు చేయమని గానీ కోర్టు ద్వారా కోరలేదు.
   అదే రిజిష్టరు భాగపరిస్కార పత్రము తేది. **23.04.1999** ద్వారా హక్కు మరియు స్వాధీనము కల్పించాలని హైకోర్టు, ఆంధ్రప్రదేశ్ **W.P. No. 13081 of 2024** ద్వారా అభ్యర్థించియున్నారు. రిజిష్టర్డ్ భాగపరిస్కార పత్రము తేది. 23.04.1999 ఎటువంటి పార్టీ కానీ, ఎండోమెంటు అనుమతులు లేని **ఎన్. నరసింహారెడ్డి** వగైరాలు ప్రజలను మభ్యపెడుతున్నారు.
6. **ఎన్. నరసింహారెడ్డి** తప్పుడు GPA తేది. **30.11.1988,** రిజిష్టర్డ్ రద్దు పత్రం తేది: **08.01.1990** కాబడిన విషయము, మరియు స్వామిజీ గతించిన విషయము **23.07.1992** మరియు రిజిష్టరు బాగపరిష్కార పత్రము తేది. **23.04.1999** ద్వారా శ్రీ స్వామి హథీరాంజీ మఠము, శ్రీ పరకాల మఠము మరియు మానికొండ కుప్పస్వామి నాయుడు, మానికొండ చక్రధర్ చౌదరి వార్లకు మాత్రమే సర్వహక్కులు స్వాధీనము, అనుభవము కలిగినట్లుగా, ఈ విషయాలన్నింటిని ఖరారు చేస్తూ A.S.J.Court, Tirupati in O.S. No. 318 of 1989 తీర్పు తేది. **13.07.2007,** Prl. J. Civil Judge Tirupati in O.S. No. 1463 of 2001 తీర్పు తేది. **26.02.2010** ప్రకారము జిల్లా కోర్టు తిరుపతి Appeal Suit No. 127 of 2008 Batch (O.S. 51 of 1990 Batch) తీర్పు తేది. **22.09.2017,** 10th A.D.J.Court, తిరుపతి, in O.S. No. 20 of 2009 తీర్పు తేది : **07.11.2017** మేరకు, గౌరవ హైకోర్టు ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు. W.P. No. 22248 of 2001, 10778 of 2002 & W.P. 11797 of 2002 తీర్పు తేది. **11.07.2016,** W.P. 18987 / 2021, 19694 / 2021 తీర్పు తేది. **03.07.2023** & W.P. 817 / 2021 తీర్పు తేది. **27.07.2023** మేరకు మరియు ఇతర తీర్పుల ద్వారా ఖరారు చేసియున్నారు. **ఎన్. నరసింహారెడ్డి** వగైరాలు వాటిపై గౌరవ హైకోర్టు A.P., అమరావతిలో Appeal దాఖలు పరిచినారు.
7. **ఎన్. నరసింహారెడ్డి,** ఎం. నవీన్ కుమార్, **వి. మునిశంకర్ యాదవ్, పి.సేతుమాదవ్, డి. ప్రభాకర్,** వి. చిరంజీవి, పి.లింగమూర్తి, పి.రజనీకాంత్, బి.అశోక్ కుమార్ నాయక్ వగైరాలుపై అన్నీ వాస్తవాలను కప్పిపుచ్చి ప్రజలను, పోలీసు, రెవిన్యూ మరియు ఎండోమెంటు అధికారులను, అనధికారులను, నాయకులను తప్పుడు సమాచారంతో మభ్యపెడుతూ మరియు దౌర్జన్యాలకు, **భూఆక్రమణకు చట్ట వ్యతిరేక** చర్యలకు పాల్పడుతున్నారు. వారికి ఎటువంటి హక్కులు లేవు.

**షెడ్యూలు : తిరుపతి రూరల్ మండలం, అవిలాల గ్రామ లెక్క దాఖలా సర్వే నెం.145, 147/1 లోని మఠం భూములు**

**మట్టా పురుషోత్తం రెడ్డి & మానికొండ చక్రధర్ చౌదరి,** న్యాయవాదులు, M.K.నాయుడు కాలని, తిరుపతి.

**శ్రీ పరకాల మఠం,** మైసూరు & తిరుపతి.

## ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

**REAL ESTATE**
Commercial, Semi-Commercial Buildings, Plots Available for sale at Tirupati. Please call on 8919506007
AJT-200871

**COMPUTER EDUCATION**
FREE Courses: DCA, DTP, MS-OFFICE (Lab Fee Only), PAID Courses: DCA, PGDCA, DTP, TALLY, MS-OFFICE, C, C++, JAVA, PYTHON, Spoken English Etc. Cont : SSCT, 663, Bhavani Nagar, Tirupati, 9440706077.
AJT-1161

**VEHICLE FOR SALE**
ఇన్నోవా 2.5G A/C, 2015 మోడల్ 7,8 సీటర్ మరియు బొలెరో EX 7 సీటర్ A/C, 2017 మోడల్ వెహికల్ అమ్మబడును. ఫైనాన్స్ అవైలబుల్. సంప్ర: 83099 47382, 97047 66039
AJT -1156

**NEUROLOGIST**
డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాలు నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.
AJT - 200853

**WANTED**
Project Manager required to work at GRASM TI MIGRANTS, APSACS (HIV AIDS) Project, Bairagipatteda, Tirupati. Qul: MSW Exp 5 years Can send to gramodayasamiti@gmail.com Contact: 9182322376, 8142173026 Last Date :20-04-2025
AJT - 200920

**FLAT FOR SALE**
తిరుపతి కపిలతీర్థం దగ్గరలో NGOs కాలనీలో కొత్త అపార్ట్‌మెంట్ నందు Ready to Occupy 2 BHK ఫ్లాట్‌లు అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్. Please Cont. : 96668 21667
AJT - 75

**బంగారం కొనబడును**
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టు మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.
AJA- 227149

**WANTED**
Wanted female telecallers. Qualification: Any Degree, Salary + Incentives. Contact No. 94944 25897. Job location: Tirupati.
AJT -200872

**FLAT FOR RENT**
No.109, First Floor, 3 BHK, Padmavathi Nilayam, Narayana puram, near Padmavathi Kalyanam, Tirupati. Con: 83098 27004
AJT -1164

**PLOTS FOR SALE**
తిరుపతి వేదాంతపురంకు సమీపములో స్వర్ణ-1లో తుడ ఫైనల్ అప్రూవ్డ్ వెంచర్‌లో 50 అంకణముల సౌత్ ఫేస్ ప్లాట్ అమ్మబడును. సంప్ర: 96768 47963
AJT -1158

**ఎర్త్ అండ్ మూవర్స్**
పాత భవనాలను, బిల్డింగ్‌లను కొట్టి సైట్ క్లియర్ చేసి సెల్లార్ గుంతలు, పిల్లర్ గుంతలు ఎత్తి ఇవ్వబడును. మరియు సిమెంట్ రోడ్డు బ్రేకింగ్ చేయబడును. సంప్ర. : 86109 26629, 91216 62024
AJT - 200795

**WANTED**
TML బైపాస్‌రోడ్డు, తిరుపతిలో నూతనంగా ప్రారంభించబడిన బాబాయ్ ఎ/సి హోటల్ నందు పనిచేయుటకు కేప్టన్స్, కిచెన్ స్టాఫ్, స్టీవార్డ్ కావలెను. సంప్ర: 79938 17777
AJT -1145

**HOUSE FOR SALE**
వెస్ట్ ఫేస్ 16x45 అన్నమయ్య రోడ్, కొత్తపల్లి విలేజ్, తిరుపతిలో మస్తాన్ నాయుడు ప్లాట్లలో నిర్మించిన ఇల్లు అమ్మబడును. సెల్ : 9966467366
AJT - 1153

**TO-LET**
తిరుపతి నిమ్మకాయల వీధి నందు బ్యూటీ పార్లర్, క్లినిక్, ఆర్యవర్క్ చేసుకోవడానికి అన్ని సదుపాయాలు కలిగిన గృహం అద్దెకు కలదు. సంప్ర. : 98483 15414
AJT -239852

**WANTED VILLA**
Wanted 4 or 5 Bed Room East / North facing villa / Individual House for Rent Purpose in Tirupati, for a Business Family Contact. Ph : 90102 03671
AJT -200870

**PLOTS FOR SALE**
తిరుపతి విశ్వతమాల ఎం.జి.బ్రదర్స్ క్లాసిక్-2 ప్లాట్-58 ఈస్ట్‌ఫేస్ 50 అం॥మరియు హైవేకి 2Km లు తండ్లం నందు ఎం.జి. బ్రదర్స్ వారి వాసవి గార్డెన్స్‌లో ప్లాట్-9 సౌత్‌ఫేస్ 48 అం॥ అర్జెంట్‌గా అమ్మబడును. సంప్ర: 98662 34866, 95050 55556
AJT -1163

**PLOTS FOR SALE**
తిరుపతి కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా సాయి మయూరి-1 తుడా అప్రూవల్ లే-అవుట్ నందు దక్షిణ ముఖం ప్లాట్ 50 అంకణములు అమ్మబడును. సంప్ర: 96768 47963
AJT - 1159

**WANTED**
హోటల్ విక్రమ్ (లాడ్జ్), RTC బస్ స్టాండ్ దగ్గర, తిరుపతి నందు 3 సంవత్సరాలు అనుభవం కలిగిన రిసెప్షనిస్ట్, రూమ్‌బాయ్స్, హౌస్ కీపింగ్ క్లీనర్లు కావలయును. Cont: 0877 - 2225313, 63636 94935.
AJT - 1162

**REAL ESTATES**
స్మార్ట్ సిటీ తిరుపతి ప్రతి ఏరియాలో ఓపెన్ ప్లాట్స్ పేరూరు- తుమ్మలగుంట బైపాస్ కమర్షియల్ ప్లాట్స్, ఇల్లులు, విల్లాస్, అపార్ట్‌మెంట్స్, ల్యాండ్స్ తీసి ఇవ్వబడును మరియు అమ్మించబడును. సంప్ర 79974 61827
AJT -1144

**WANTED**
A.V. Residential Layouts & Developers, Tirupati, Office నందు Recepionist and Sales Executive గా పనిచేయుటకు కావలెను. Persons: 2, Any Degree, Salary: 13 to 15 Thousands and incentives. Cont. 98669 24567, 80999 33302
AJT -200867

**PLOTS FOR SALE**
తిరుపతి IIT, IISER అనుకొని నేషనల్ హైవేలో ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్స్ ధర 6లక్షలకే, స్పాట్ రిజిస్ట్రేషన్, డైరెక్ట్ ఓనర్, ఫోన్: 95027 74175, 79959 92114
AJT -1146

**FLAT FOR SALE**
తిరుపతి KT రోడ్డు, NGO కాలనీ My Home అపార్ట్‌మెంట్‌లో 5th Floor, డూప్లెక్స్, సౌత్ ఫేస్, ఫ్లాట్ నెం. 504 (2300 Sft.) కార్ పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మబడును. సంప్ర.:95050 55556, 98662 34866
AJT 1157

**పాఠకులకు ముఖ్యగమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి






## ఆంధ్రజ్యోతి-ఐఆర్ఎంఎస్ ఎడ్యుకేషన్ ఎక్స్‌పోకు

# అనూహ్య స్పందన



తిరుపతి(విద్య/రూరల్), ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో శనివారం ప్రారంభమైన ఆంధ్రజ్యోతి-ఐఆర్ఎంఎస్ ఎడ్యుకేషన్ ఎక్స్‌పోకు విశేష ఆదరణ లభించింది.యూజీ, పీజీ, పీహెచ్‌డీ విభాగాల్లో ఆఫర్ చేస్తున్న కోర్సులు, ఫీజులు,ప్లేస్‌మెంట్స్, వసతి సదుపాయాలను వందలాదిమంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తెలుసుకున్నారు. ఫారిన్‌విద్యకు సంబంధించి కన్సల్టెన్సీల ద్వారా అవసరమైన సమాచారంపై కొందరు ఆసక్తి ప్రదర్శించారు. బుక్‌లెట్స్, బ్రోచర్లను విద్యాసంస్థల ప్రతినిధులు అందజేశారు. సందర్శకులకు సమగ్ర విద్యాసమాచారం అందించేలా ఏర్పాట్లు చేశామని నిర్వాహకులు ఇంటిగ్రేటెడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ (ఐఆర్ఎంఎస్) ఫౌండర్ అండ్ సీఈవో రాజ.సి, టర్న్‌కీ ఈవెంట్స్ ఫౌండర్ అండ్ సీఈవో రాధాక్రిష్ణన్ టీకే తెలిపారు.

### ఒకే వేదికపై ప్రముఖ కాలేజీలు



ఒకే వేదికపైకి ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలలు రావడం సంతోషకరం. ప్రముఖ విద్యాసంస్థల్లో ఫీజుల వివరాలు వంటి పూర్తి సమాచారాన్ని తెలుసుకోగలిగాను. పొరుగురాష్ట్రాల్లోని విద్యాసంస్థల్లో చేర్చేందుకు ఆసక్తి ఉన్న తల్లిదండ్రులు వ్యయ ప్రయాసల కోర్చి తిరగాల్సిన అవసరం లేకుండానే ఎక్స్‌పోని నిర్వహించడం ప్రయోజనకరం.

- సి.మణికంఠ, ఫిజిక్స్ అధ్యాపకుడు, తిరుపతి

### వ్యయప్రయాసలు తప్పాయి



ప్రముఖ విద్యాసంస్థలను ఆంధ్రజ్యోతి-ఐఆర్ఎంఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఒకే వేదికపైకి తీసుకు రావడం అభినందనీయం. మధ్య తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులు దూరాన పొరుగునవున్న రాష్ట్రాలలో వ్యయ ప్రయాసల కోర్చి తిరిగే అవసరం లేకుండా వారి ముగింటకే విద్యాసంస్థలను తీసుకొచ్చి సమగ్ర విద్యాసమాచారాన్ని అందించడం సంతోషంగా ఉంది.

- నరేశ్‌కుమార్‌రెడ్డి, అపోలో యూనివర్సిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్

### మంచి స్పందన వస్తోంది



గతంలోనూ ఆంధ్రజ్యోతి నిర్వహించిన ఎక్స్‌పోలో పాల్గొన్నాం. ఎంతో విజయవంతంగా నిర్వహించారు. విశేష స్పందన లభించింది. ఇప్పుడు కూడా అదేతరహాలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుంచి విశేష ఆదరణ లభిస్తుండడం సంతోషంగా ఉంది.

- రమ్యకృష్ణ, రాజలక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అడ్మిషన్స్ హెడ్

### ఎంతో ఉపయుక్తమిది



విద్యార్థులు ఎలాంటి కోర్సులను ఎంపిక చేసుకోవాలి. వాటి వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలిపేందుకు ఎక్స్‌పో ఉపకరిస్తుంది. మా సంస్థతో పాటు దక్షిణ భారతదేశంలో పేరొందిన ప్రముఖ విద్యాసంస్థలు పాల్గొనడం సంతోషంగా ఉంది.

- డాక్టర్ ఎ.కదిరవన్, ఎస్ఆర్ఎం రామాపురం క్యాంపస్ డైరెక్టర్

### ఎంతో ఉపయోగకరం

మాఅమ్మాయి ఇంటర్మీడియట్ చదివింది. బెంగుళూరు, చెన్నై వంటి నగరాల్లో ఇంజినీరింగ్ కోర్సు చేయాలనుకున్నాం. ఆంధ్రజ్యోతిలో వెలువడిన వార్త చూసి ఈ ఎడ్యుకేషన్ ఎక్స్‌పోకు వచ్చాను. ఉపయోగకరంగా ఉంది. ఇంజినీరింగ్ కోర్సుల వివరాలను తెలుసుకున్నాను.

- జయశంకర్, తిరుపతి

### అవగాహన ఏర్పడింది



పొరుగున ఉన్న పెద్ద నగరాల్లో ఇంజనీరింగ్ కోర్సు చదవాలనుకుంటున్నా. ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ఒకే వేదికపైకి పేరుపొందిన ప్రముఖ కళాశాలలను తీసుకు రావడం శుభపరిణామం. ఇంజినీరింగ్ కోర్సును ఆఫర్ చేస్తున్న విద్యాసంస్థల నుంచి కాలేజీ, హాస్టళ్ల ఫీజులు, ప్లేస్‌మెంట్స్ వంటి అంశాలపై అవగాహన కలిగింది.

- భార్గవ్, మదనపల్లె

### ఎక్స్‌పో ప్రయోజనకరం



నేను ఇంటర్మీడియట్ పూర్తిచేశాను. ఇంజనీరింగ్‌లో చేరాలనుకుంటున్నాను. ఇక్కడి స్టాళ్లను చూశాను. ప్రముఖ విద్యాసంస్థలు ఏఏ కోర్సులను ఆఫర్ చేస్తున్నాయో అవగాహన పొందా. ఎక్స్‌పో మాలాంటి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం.

- వెన్నెలారెడ్డి, తిరుపతి

## వెంకన్న సేవలో సినీ తారలు

సినీ హీరోయిన్లు సమంత, కయాదు లోహర్ తిరుమల వెంకన్నను దర్శించుకున్నారు. 'డ్రాగన్' సినిమాతో మంచి గుర్తింపు పొందిన కయాదు లోహర్ శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు.సమంత తాను నిర్మిస్తున్న 'శుభం' సినిమా హీరో హర్షిత్‌రెడ్డి, హీరోయిన్ శ్రియ తదితరులతో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీకాళహస్తి వెళ్లిన ఆమె వాయులింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి





## కేఎస్ఎస్‌లో భాగస్వాములు కండి



తిరుపతి, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ప్రతి నాయకుడూ కుటుంబ సాధికార సారథులు (కేఎస్ఎస్)గా ఉండాలని టీడీపీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ అన్నారు. శనివారం ఓ ప్రైవేట్ హోటల్లో నియోజకవర్గ సంస్థాగత ఎన్నికలపై సమీక్ష సమావేశం జరిగింది. ఇందులో నియోజకవర్గ పరిశీలకులు చిట్టిబాబు, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహయాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్‌చార్జి కూడా కేఎస్ఎస్‌లో ఉండాలని పార్టీ ఆదేశించిందన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ కేఎస్ఎస్‌లో భాగమై ఉండాలని తెలియజేశారు. సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు ఊకా విజయకుమార్, చందన స్రవంతి, కుమారమ్మ, కరాటే చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ తిరుపతికి సహకరించండి : కమిషనర్




తిరుపతి, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): ప్రమాదకరమైన ఎలక్ట్రానిక్ వేస్ట్ తమకు అందజేసి నగర శుభ్రతకు సహకరించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం ఈ-వేస్ట్ సేకరణ, నిర్వహణపై కార్పొరేషన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి శ్రీదేవి కాంప్లెక్స్ వరకు జరిగిన ఈర్యాలీని కమిషనర్ మౌర్యతో పాటు యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, శాప్ ఛైర్మన్ రవినాయుడు, డిప్యూటీ మేయర్లు ఆర్సీ మునికృష్ణ, ముద్ర నారాయణ, ఏపీఎంఐడీసీ డైరెక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ-వేస్టను న్యూబాలాజీ కాలనీలోని అన్న క్యాంటీన్ పక్కన ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఆర్ సెంటర్‌లో ఇవ్వాలన్నారు. అనంతరం ఈ-వేస్ట్ అందించిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీసీ చరణ్‌తేజ్ రెడ్డి, డీసీ అమరయ్య, ఎస్ఈ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం పార్క్‌లో స్వచ్ఛాంధ్ర



తిరుపతి(ఆటోనగర్)ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రకాశం పార్క్‌లో ఆదివారం ప్రకాశం పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యర్థాలను తొలగించారు. అనంతరం 100 మంది వాకర్స్‌కు రాయలసీమ ఏజెన్సీస్ అధినేత వేంకటేశ్వర్లు టీషర్టులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ కృష్ణప్రసాద్, వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు సుబ్రమణ్యం రాజు, గోపీనాథ్, చంద్రకాంత్, గురునాథ్, జగన్నాథం, సోనీ వేంకటేశ్వర్లు, దాసు, మస్తాన్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల సీఆర్వో పునర్ వ్యవస్థీకరణకు ప్రణాళిక

తిరుమల, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): తిరుమలలో భక్తుల రద్దీకి అనుగుణంగా కేంద్రీయ విచారణ కార్యాలయం(సీఆర్వో)లో మెరుగైన వసతులు కల్పించడంపై టీటీడీ ఈవో శ్యామలరావు అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి శనివారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో సమీక్షించారు. కొంతకాలంగా రద్దీ సమయాల్లో సీఆర్వోకు అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తున్నారు. చాలా కాలం క్రితం నిర్మించిన ఈ భవనంలో భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈక్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్(విజయవాడ)కు చెందిన ఆర్కిటెక్ట్, అర్బన్ డిజైనర్ కార్తీక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో సమగ్ర ప్రణాళికను టీటీడీ అధికారులకు వివరించారు. భక్తుల రాకపోకలను సులభతరం చేయడం, స్థల వినియోగాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం, సీఆర్వో, ఏపీసీ-1 ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై పలు ప్రతిపాదనలు చేశారు. ఈసందర్భంగా ఈవో ప్రత్యేక క్యూలైన్లు, భక్తులు వేచిఉండే ప్రాంతాలు, ప్రస్తుత భవనాల పునరుద్ధరణ వంటి అంశాలపై విశ్లేషాత్మకంగా చర్చించారు. ఈప్రణాళిక టీటీడీ దీర్ఘకాలిక మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా కూడా ఉండాలని సూచించారు. సమావేశంలో సీఈ సత్యనారాయణ, టీటీడీ పట్టణ ప్రణాళిక- డిజైన్ నిపుణులు రాముడు, ఎస్టేట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీఈవో హరీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల పాట సజీవం




తిరుపతి(కల్చరల్), ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఘంటసాల పాట ప్రతిఒక్కరి నోట సజీవంగా ఉంటుందని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. ఘంటసాల గాన గౌతమి- భీమవరం, ఘంటసాల గాన కళాపీఠం - తిరుపతి సంయుక్త ఆధ్వర్యంలో ఘంటసాల స్వరనీరాజనం కార్యక్రమం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన సంగీత విభావరి ఆకట్టుకుంది. కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, చిప్పాడ నాగేశ్వరరావు, మల్లం విజయ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జంతువులు, పక్షులకు నీరు, ఆహారం కోసం పాత్రల సేకరణ

తిరుపతి(కల్చరల్), ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): స్థానిక అలిపిరి రోడ్డులోని దివ్యారామంలో శనివారం జంతువులు, పక్షులకు నీరు, ఆహారం అందించేందుకు కావాల్సిన పాత్రల సేకరణ కార్యక్రమాన్ని వాటర్ ఆఫ్ వాయిలెస్ (డబ్ల్యూఎఫ్‌వి) ఎన్జీవో సంస్థ చేపట్టింది.

## రియల్ ఎస్టేట్ వ్యాపారిపై కత్తితో దాడి.. పరిస్థితి విషమం



రుయాలో చికిత్స పొందుతున్న సురేష్‌రెడ్డి

తిరుపతి(నేరవిభాగం) ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): తిరుపతికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై ఇద్దరు దుండగులు కత్తితో దాడిచేశారు. ఈ ఘటన శనివారం చింతచేనులో చోటు చేసుకుంది. ఈస్ట్ సీఐ రామకృష్ణ కథనం మేరకు.. చింతల చేనుకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి సురేష్‌రెడ్డికి, అతడి స్నేహితుడు ప్రసాద్‌కు కొంతకాలంగా గొడవలు ఉన్నాయి. శనివారం మంచిగా ఫోన్‌లో మాట్లాడిన ప్రసాద్ తర్వాత సురేష్‌రెడ్డి ఇంటికి వెళ్లాడు. తొలుత మాటలు కలిపాడు. మాటమాట గొడవకు దారితీసింది. పథకం ప్రకారం తనవెంట తెచ్చుకున్న కత్తితో సురేష్ రెడ్డిపై దాడిచేయడంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని పోలీసులు రుయా ఆస్పత్రికి తరలించారు. నిందితుడు ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నేడు చర్లపల్లికి ప్రత్యేక రైలు

తిరుపతి(సెంట్రల్) ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): వేసవి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి-చర్లపల్లిల మధ్య ప్రత్యేక రైలు(02763) నడుపుతున్నామని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఎ.శ్రీధర్ తెలిపారు. ఈ రైలు ఆదివారం తిరుపతిలో సాయంత్రం 5 గంటలకు బయలుదేరి రేణిగుంట, శ్రీకాళహస్తి, గూడూరు, నెల్లూరు, ఒంగోలు. చీరాల, తెనాలి, విజయవాడ, కొండపల్లి, ఖమ్మం, మహబుబబాద్, వరంగల్, ఖాజీపేట, జనగామ్‌ల మీదుగా చర్లపల్లికి మరుసటి రోజు ఉదయం 6.10 గంటలకు చేరుకొంటుందని ఆయన వివరించారు.

## రేపటి నుంచి రేర్ ఎర్త్స్‌పై అంతర్జాతీయ సదస్సు

- ఎస్వీయూకు తరలిరానున్న 200 మంది దేశ, విదేశీ ప్రతినిధులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో సోమవారం నుంచి అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. సైన్స్, టెక్నాలజీ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ రేర్ ఎర్త్ అంశంపై మూడు రోజులు ఈ సదస్సు కొనసాగనుంది. ఎస్వీయూ ఫిజిక్స్ - పద్మావతి వర్సిటీ బయో టెక్నాలజీ సంయుక్తంగా చేపట్టిన ఈ సదస్సుకు సంబంధించిన వివరాలను ఎస్వీయూ వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు శనివారం మీడియాకు వెల్లడించారు. ముంబైకి చెందిన రేర్ ఎర్త్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో 200 మంది దేశ, విదేశీ ప్రతినిధులు పరిశోధనా పత్రాలు సమర్పిస్తారని తెలిపారు. సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు మాట్లాడుతూ సోమవారం ఉదయం 9.30 గంటలకు పద్మావతి వర్సిటీ ఇందిర ప్రియదర్శిని ఆడిటోరియంలో సదస్సు ప్రారంభం కానుందన్నారు. ఈ సమావేశంలో సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మావతి, హెచ్ఆర్డీ డైరెక్టర్ విజయలక్ష్మి, ప్రొఫెసర్ ఎంఎల్‌పీ రెడ్డి, ప్రొఫెసర్ సీకే జయశంకర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

తిరుపతి(నేరవిభాగం) ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి గాయాలైన ఘటన సి. మల్లవరం క్రాస్ వద్ద శనివారం చోటుచేసుకుంది. తిరుపతి రూరల్ ఎస్ఐ రామకృష్ణ కథనం మేరకు.. తిరుపతి నుంచి బెంగళూరు వెళుతున్న కారులో కొందరు వెళుతుండగా కాణిపాకం నుంచి తిరుపతికి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ఘటనలో త్రివేణికి తలకు గాయాలు కాగా సురేంద్రకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదుచేసి త్రివేణిని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు.

### తిరుమల మాడవీధుల్లో పెరిగిపోతున్న శునకాలు

తిరుమల, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): తిరుమలలోని శ్రీవారి ఆలయ మాడవీధుల్లో శునకాల సంచారం పెరిగిపోతోంది. సాధారణంగా తిరుమలలో శునకాలు కనిపిస్తే హెల్త్ విభాగం గుర్తించి వాహనాల ద్వారా తిరుమల నుంచి తరలించాలి. ఇటీవల హెల్త్ విభాగం నిర్లక్ష్యంతో శునకాల సంచారం అధికమైపోయింది. ఒకప్పుడు కాటేజీలు, హోటళ్ల వద్ద కనిపించే శునకాలు ఇప్పుడు ఏకంగా ఆలయం ముందుకే వచ్చేస్తున్నారు. తాజాగా శనివారం సాయంత్రం కూడా స్వామివారి తిరుచ్చి వాహనం వచ్చే ముందు ఓ శునకం ఆలయం ముందు కనిపించింది.

## శ్రీవారి సర్వశ్రేయాస్ ట్రస్టుకు రూ.10 లక్షల విరాళం

తిరుమల, ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): టీటీడీ సర్వశ్రేయాస్ ట్రస్టుకు శనివారం రూ.10 లక్షలు విరాళంగా అందింది. బెంగళూరుకు చెందిన బీఎంకే నగేష్ తరఫున టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి విరాళం డీడీని తిరుమలలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు.

### శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ సీఎం రమేష్, కర్ణాటక మంత్రి రేవన్న వేరువేరుగా ఆలయంలోకి వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నారు. అలాగే ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, ఎమ్మెల్యే మురళీమోహన్, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు సీతారాం, జంగం రాజేంద్రప్రసాద్, బత్తుల రాజేంద్రప్రసాద్, ఆదిలక్ష్మి త్రిపర్ణ, ఎమ్మెల్సీ అనంత్‌బాబు, పుదుచ్చేరి ఎంపీ సెల్వగణపతి కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

## విద్యుత్ అంతరాయాలను నియంత్రిస్తాం



33 కేవీ బ్రేకర్లను ప్రారంభిస్తున్న ఎస్ఈ సురేంద్రనాయుడు

తిరుపతి(ఆటోనగర్) ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): తిరుపతి టౌన్ డివిజన్ పరిధిలో విద్యుత్ అంతరాయాలను నియంత్రిస్తామని ఇందుకోసం ఫీడర్ల సంఖ్య పెంచుతున్నామని తిరుపతి జిల్లా ఎస్ఈ సురేంద్రనాయుడు వెల్లడించారు. శనివారం తిరుచానూరురోడ్డులోని 132కేవి సబ్‌స్టేషన్‌లో నూతనంగా రెండు 33 కేవీ సామర్థ్యం గల బ్రేకర్లను అమర్చిన పద్మావతిపురం, శ్రీనివాసపురం ఫీడర్లను ఆయన ప్రారంభించారు. ఈ ఫీడర్ల ద్వారా విద్యుత్ సరఫరా చేస్తే సరఫరాలో అంతరాయం ఉండదని తెలియజేశారు. నగర పరిధిలో మరో రెండు 33 కేవీ విద్యుత్ ఫీడర్లను ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్ఈ కరుణాకర్, ఈఈ వాసన్, డీఈ ఈఈ కుప్పయ్య, ఏఈ సుప్రజ, టౌన్ డివిజన్ ఈఈ వి.చంద్రశేఖర్ రావు, డీఈ ఈఈ జయప్రకాష్, ఏఈలు వెంకటరమణ, శ్రీనివాసులు, కేశవులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్లానింగ్..!

- కత్తులతో బెదిరించి మీనాక్షి పాన్ మసాలా హోల్‌సేల్ దుకాణంలో రూ.6.30 లక్షల చోరీ
- కొనుగోలు చేసిన వ్యక్తే ప్రధాన నిందితుడు
- సహకరించిన మరో ముగ్గురి కోసం పోలీసుల గాలింపు

పుత్తూరు అర్బన్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ముగ్గురు వ్యక్తులు బుల్లెట్ వాహనంపై వచ్చారు.. పాన్ మసాలా హోల్ సేల్ దుకాణంలోకి చొరబడి డబ్బులు ఇవ్వమని యజమానికి కత్తులు చూపి బెదిరించారు. రూ.6.30 లక్షల నగదును తీసుకుని ఉడాయించారు. పక్కా ప్లానింగ్‌తోనే ఈ చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన శనివారం పుత్తూరులోని ఆర్డీఎం గేటు, మరాఠి గేటు మధ్యన ఈశ్వరీ కల్యాణమండపం పక్కనే మీనాక్షి పాన్ మసాలా హోల్ సేల్ దుకాణంలో ఉదయం 7 గంటల సమయంలో చోటుచేసుకుంది. సీఐ సురేంద్ర నాయుడు కథనం మేరకు.. పాన్ మసాలాల కోసం పిచ్చాటూరుకు చెందిన ఠాగూర్ రూ.4.30 లక్షలు నగదు చెల్లించి పాన్ మసాలాల లోడ్‌ను బొలెరో ట్రక్కుకు లోడ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ముగ్గురు వ్యక్తులు బుల్లెట్‌పై అక్కడకు చేరుకున్నారు. ఇద్దరు వ్యక్తులు మాత్రమే హోల్‌సేల్ దుకాణంలోకి చొరబడ్డారు. కౌంటర్‌లో ఉన్న యజమాని తనయుడు మహేంద్రకు కత్తులు చూపారు. నగదు తీయమంటూ బెదిరించారు. నా వద్ద నగదు లేదని మహేంద్ర చెప్పినా వినిపించుకోలేదు. నీ వద్ద నగదు ఉందని మాకు తెలుసంటూ సమాధానం ఇచ్చారు. ఠాగూర్ ఇచ్చిన నగదుతో పాటు అంతకుముందు వేరొక వ్యక్తి ఇచ్చిన రూ.2 లక్షల నగదును తీసుకెళ్లిపోయారు. అంతే కాకుండా వారి సెల్‌ఫోన్‌లు కూడా తీసుకెళ్లారు. ఈ క్రమంలో వారిని నిలువరించే ప్రయత్నం చేసిన మహేంద్ర కుడి భుజంపై కత్తితో గాయం చేశారు. అలాగే అతడి అసిస్టెంట్ సునీల్ కూడా అడ్డుకోబోయాడు. అతడిని తీవ్రంగా గాయపరిచారు. నగదుతో బైక్‌లో పుత్తూరు ఆర్టీసీ బస్టాండ్ వైపు పరారైన నిందితులను వెంబడించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. నిందితులు తప్పించుకు పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగారు. పిచ్చాటూరుకు చెందిన ఠాగూరును అదుపులోకి తీసుకుని విచారించారు. చేసిన తప్పును ఒప్పుకున్నాడు. నిందితుల వివరాలను తెలియజేశాడు. కాగా, ఆ నిందితులు చెన్నైకు చెందిన నేరస్తులుగా గుర్తించామని, వారిని అదుపులోకి తీసుకునేందుకు పుత్తూరు పోలీసుల బృందం బయలుదేరి వెళ్లిందని సీఐ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. నిందితులను త్వరితగతిన అదుపులోకి తీసుకుని నగదు రికవరీ చేస్తామని సీఐ స్పష్టం చేశారు.

In the Court of the V Additional Junior Civil Judge of Tirupati
O.S.no.1081/2022
K.Jayalakshmi .Petitioner/ Plaintiff
Vs.
K.Chandrasekhar Raju, S/o. Late Chengama Raju, D.No.14/152, Gowri Nagar, Renigunta, Tirupati District.
... Defendant

SUIT SUMMONS TO DEFENDANT

మీరు చెల్లించాల్సిన ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం వాది మీపై దావా వేసియున్నారు. మీ యొక్క హాజరు నిమిత్తం కోర్టు వారు తేది: 01.05.2025కి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన ఉదయం 10.30గం॥లకు నేరులోగాని, వకీలు ద్వారా హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించ బడును.
వాయిదా తేది : 01.05.2025
ఇరుగు సురేంద్ర
నారాయణ రావు,
అడ్వకేట్స్, తిరుపతి

## రోజా అనుచిత వ్యాఖ్యలపై జనసేన మండిపాటు

- దిష్టిబొమ్మ దహనం


రోజా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న జనసేన నాయకులు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పెండ్లి మండపం వద్ద శనివారం జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోట వినుత ఆధ్వర్యంలో మాజీ మంత్రి రోజా దిష్టి బొమ్మకు చెప్పుల దండ వేసి దహనం చేశారు. వినుత మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్, ఆయన కుమారుడిపై రోజా అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. నగరి ప్రజలు బుద్ధి చెప్పినా రోజా మారలేదన్నారు. మరోసారి ఇలా మాట్లాడితే రోజా ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకుమార్, చంద్రశేఖర్, తోట గణేష్, నాగరాజు, చంద్రశేఖరరావు, లక్ష్మి, రాజ్యలక్ష్మి, నితీష్, వెంకటరమణయాదవ్, లక్ష్మణ్‌యాదవ్, శీను, వినోద్, లక్ష్మణ్, మహేష్, సురేష్, దుమ్ము, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో సినీనటి సమంత


సమంతను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం ప్రముఖ సినీ హీరోయిన్ సమంత దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. తాను నిర్మాతగా మారి తీసిన శుభం సినిమా విజయవంతం కావాలని స్వామి అమ్మవార్లను ప్రార్థించారు. అనంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు ఆమెను ఆశీర్వదించి, స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలను అందజేశారు.

## శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో వీవీఎస్ లక్ష్మణ్



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు ఆయనను ఆశీర్వదించి, స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని రద్దుచేయాలి

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): దేశంలో ముస్లింలకు అన్యాయం చేసే వక్ఫ్‌బోర్డు సవరణ చట్టం, నల్లచట్టాలను రద్దు చేయాలని శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు కూడలి అంబేడ్కర్ విగ్రహం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వామపక్ష, ముస్లిం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంబేడ్కర్ రాజ్యాంగాన్ని గంగలో కలిపే విధంగా ప్రవర్తిస్తుందని ఆరోపించారు. ముస్లింలు, దళితులు ఐక్యంగా నల్లచట్టాలను రద్దు చేసే వరకు పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ సిరాజ్‌బాషా, నాయకులు పఠాన్ ఫరీద్, గోరా, లాలు, షేక్ అస్లాం, లాల్‌బాషా, నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, సీపీఎం, సీపీఐ నాయకులు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

సత్యవేడు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): సత్యవేడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు వీ2హెల్ప్‌యూ స్వచ్ఛంద సంస్థ 20 కంప్యూటర్లను వితరణగా అందించారు. శనివారం పాఠశాలలో జరిగిన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హెచ్‌ఎం భారతి, డీవైఈవో ప్రభాకర్‌రాజు, ఎంఈవో రవి సమక్షంలో ఆ సంస్థ ప్రతినిధి, పాఠశాల పూర్వ విద్యార్థి బాలచంద్రారెడ్డి కంప్యూటర్లను అందించి, కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాలలో అవకతవకలపై డీవైఈవో విచారణ

బుచ్చినాయుడుకండ్రిగ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పల్లమాల ఉన్నత పాఠశాలలో అవకతవకలపై ఎంఈవోలతో కలసి డీవైఈవో ప్రభాకర్‌రాజు శనివా రం విచారణ చేపట్టారు. పాఠశాలలో జరిగే అవకతవకలపై కలెక్టర్, డీఈవో, విద్యాశాఖ మంత్రి, రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్‌కు పాఠశాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు, బడుగు, బలహీన వర్గాల పేరుతో లేఖల ద్వారా ఫిర్యాదులు చేశారు. డీఈవో కేవీఎన్ కుమార్ ఆదేశాల మేరకు పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను డీవైఈవో విచారణ చేసి వివరాలు సేకరించారు.

## ఆర్టీసీ బస్సు సర్వీసు పునఃప్రారంభం

వరదయ్యపాళెం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): సంతవేలూరు మీదుగా సూళ్లూరుపేటకు వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసును శనివారం ఎమ్మెల్యే ఆదిమూలం పునఃప్రారంభించారు. గతంలో ఈ మార్గంలో బస్సు నడుస్తుండేది. వర్షాల కారణంగా రోడ్డు దెబ్బతినడంతో నిలిపివేశారు.

## బీజేపీ నూతన అధ్యక్షుడిగా కుబేరన్ ఏకగ్రీవం

పిచ్చాటూరు, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): రామగిరి అంకాళమ్మ ఆలయ పరిసరాల్లో శనివారం జరిగిన పిచ్చాటూరు మండల బీజేపీ నూతన కార్యవర్గ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా అడవికండ్రిగ గ్రామానికి చెందిన కుబేరన్ పాలేగార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిరుపతి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు చంద్రప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. అనంతరం నూతన అధ్యక్షుడిని శాలువలతో సత్కరించారు. కుబేరన్ మాట్లాడుతూ బీజేపీని గ్రామ స్థాయి నుంచి విస్తరించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు.

# పుత్తూరు వార్తలు

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత


ఎలక్ట్రానిక్ పరికరాలను సేకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్, పక్కన డీఈఈ చంద్రశేఖర్‌రెడ్డి

పుత్తూరు అర్బన్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా స్వీకరించాలని మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయ పరిసరాలను శుభ్రపరిచారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పాటు చేశారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కమిషనర్ మున్సిపల్ మార్కెట్‌లో విస్తృతంగా పర్యటించారు.

- పుత్తూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి ఆధ్వర్యంలో కళాశాలలో ఎలక్ట్రానిక్స్ వ్యర్థాల సేకరణ మీద అవగాహన సదస్సు జరిగింది. పట్టణంలో విద్యార్థులు, అధ్యాపకులు ర్యాలీ నిర్వహించారు. అధ్యాపకులు శ్రీనివాసులు, బాబురావు, వీరయ్య, సుజనా, దేవకి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

పుత్తూరు, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఆ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పుత్తూరు ఎంపీడీవో రమేష్‌బాబు కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంఈవోలు, ఐసీడీఎస్ పీవో, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఎంఈవోలు తిరుమలరాజు, బాలసుబ్రమణ్యం, ఐసీడీఎస్ పీవో ప్రమీల పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హామీతో దీక్ష విరమణ

బుచ్చినాయుడుకండ్రిగ, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కనమనంబేడులో అర్హులైన దళితులందరికీ ఇంటి పట్టాలు ఇప్పిస్తామని ఎమ్మెల్యే ఆదిమూలం హామీ ఇచ్చారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఇంటి పట్టాల కోసం గత 39 రోజులుగా సీపీఐ ఆధ్వర్యంలో దళితులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు శనివారం ఎమ్మెల్యే, తహసీల్దార్ శ్రీదేవి చేరుకుని ఇంటి పట్టాలు ఇప్పిస్తామని హామి ఇచ్చి, నిమ్మరసం తాగించి దీక్షను విరమింపజేశారు.

## భూసేకరణ జీవోను రద్దు చేయాలి

సత్యవేడు, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇరుగుళం, కొల్లడం, పెద్దఈటిపాకం రాళ్లకుప్పం గ్రామాల్లో ఏపీఐఐసీ ద్వారా చేపడుతున్న భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 39ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సంబంధిత గ్రామాల రైతులు శనివారం స్థానిక తహసీల్దార్ రాజశేఖర్‌కు వినతి పత్రం అందించారు. రైతులు మాట్లాడుతూ కనీసం తమ అభిప్రాయాలు సైతం తెలుసుకోకుండా ప్రభుత్వం భూసేకరణ జరపడం శోచనీయమన్నారు.



ఆంధ్రజ్యోతి-ఐఆర్ఎంఎస్ ఎడ్యుకేషన్ ఎక్స్‌పోకు

# అనూహ్య స్పందన

తిరుపతి(విద్య/రూరల్), ఏప్రిల్19(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో శనివారం ప్రారంభమైన ఆంధ్రజ్యోతి-ఐఆర్ఎంఎస్ ఎడ్యుకేషన్ ఎక్స్‌పోకు విశేష ఆదరణ లభించింది. యూజీ, పీజీ, పీహెచ్‌డీ విభాగాల్లో ఆఫర్ చేస్తున్న కోర్సులు, ఫీజులు,ప్లేస్‌మెంట్స్ వసతి సదుపాయాలను వందలాదిమంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తెలుసుకున్నారు. ఫారిన్‌విద్యకు సంబంధించి కన్సల్టెన్సీల ద్వారా అవసరమైన సమాచారంపై కొందరు ఆసక్తి ప్రదర్శించారు. బుక్‌లెట్స్ బ్రోచర్లను విద్యాసంస్థల ప్రతినిధులు అందజేశారు. సందర్శకులకు సమగ్ర విద్యాసమాచారం అందించే లా ఏర్పాట్లు చేశామని నిర్వాహకులు ఇంటిగ్రేటెడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ (ఐఆర్ఎంఎస్) ఫౌండర్ అండ్ సీఈవో రాజ.సి, టర్న్‌కీ ఈవెంట్స్ ఫౌండర్ అండ్ సీఈవో రాధాక్రిష్ణన్ టీకే తెలిపారు.

### వ్యయప్రయాసలు తప్పాయి



ప్రముఖ విద్యాసంస్థలను ఆంధ్రజ్యోతి-ఐఆర్ఎంఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఒకే వేదికపైకి తీసుకురావడం అభినందనీయం. మధ్యతరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులు దూరాన పొరుగున వున్న రాష్ట్రాలలో వ్యయ ప్రయాసలకోర్చి తిరిగే అవసరం లేకుండా వారి ముగింటకే విద్యాసంస్థలను తీసుకొచ్చి సమగ్ర విద్యాసమాచారాన్ని అందించడం సంతోషంగా ఉంది.

**- నరేశ్‌కుమార్‌రెడ్డి, అపోలో యూనివర్సిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్**

### మంచి స్పందన వస్తోంది



గతంలోనూ ఆంధ్రజ్యోతి నిర్వహించిన ఎక్స్‌పోలో పాల్గొన్నాం. ఎంతో విజయవంతంగా నిర్వహించారు. విశేష స్పందన లభించింది. ఇప్పుడు కూడా అదేతరహాలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుంచి విశేష ఆదరణ లభిస్తుండడం సంతోషంగా ఉంది.

**- రమ్యకృష్ణ, రాజలక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అడ్మిషన్స్ హెడ్**

### ఎంతో ఉపయుక్తమిది



విద్యార్థులు ఎలాంటి కోర్సులను ఎంపిక చేసుకోవాలి.. వాటి వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలిపేందుకు ఎక్స్‌పో ఉపకరిస్తుంది. మా సంస్థతో పాటు దక్షిణ భారతదేశంలో పేరొందిన ప్రముఖ విద్యాసంస్థలు పాల్గొనడం సంతోషంగా ఉంది.

**- డాక్టర్ ఎ.కదిరవన్, ఎస్ఆర్ఎం రామాపురం క్యాంపస్ డైరెక్టర్**

### ఒకే వేదికపై ప్రముఖ కాలేజీలు



ఒకే వేదికపైకి ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలలు రావడం సంతోషకరం. ప్రముఖ విద్యాసంస్థల్లో ఫీజుల వివరాలు వంటి పూర్తి సమాచారాన్ని తెలుసుకోగలిగాను. పొరుగురాష్ట్రాల్లోని విద్యాసంస్థల్లో చేర్చేందుకు ఆసక్తి ఉన్న తల్లిదండ్రులు వ్యయ ప్రయాసలకోర్చి తిరగాల్సిన అవసరం లేకుండానే ఎక్స్‌పోని నిర్వహించడం ప్రయోజనకరం.


**- సి.మణికంఠ, ఫిజిక్స్ అధ్యాపకుడు, తిరుపతి**












ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

**REAL ESTATE**
Commercial, Semi-Commercial Buildings, Plots Available for sale at Tirupati. Please call on 8919506007
AJT-200871

**WANTED**
Wanted female telecallers. Qualification: Any Degree, Salary + Incentives. Contact No. 94944 25897. Job location: Tirupati.
AJT -200872

**WANTED VILLA**
Wanted 4 or 5 Bed Room East / North facing villa / Individual House for Rent Purpose in Tirupati, for a Business Family Contact. Ph : 90102 03671
AJT -200870

**COMPUTER EDUCATION**
FREE Courses: DCA, DTP, MS-OFFICE (Lab Fee Only), PAID Courses: DCA, PGDCA, DTP, TALLY, MS-OFFICE, C, C++, JAVA, PYTHON, Spoken English Etc. Cont : SSCT, 663, Bhavani Nagar, Tirupati, 9440706077.
AJT-1161

**FLAT FOR RENT**
No.109, First Floor, 3 BHK, Padmavathi Nilayam, Narayana puram, near Padmavathi Kalyanam, Tirupati. Con: 83098 27004
AJT -1164

**PLOTS FOR SALE**
తిరుపతి విక్కతమాల ఎం.జి.బ్రదర్స్ క్లాసిక్-2 ప్లాట్-58 ఈస్ట్‌ఫేస్ 50 అం॥మరియు హైవేకి 2Km లు తండ్లం నందు ఎం.జి. బ్రదర్స్ వారి వాసవి గార్డెన్స్‌లో ప్లాట్-9 సౌత్‌ఫేస్ 48 అం॥ అర్జెంట్‌గా అమ్మబడును. సంప్ర: 98662 34866, 95050 55556
AJT -1163

**VEHICLE FOR SALE**
ఇన్నోవా 2.5G A/C, 2015 మోడల్ 7,8 సీటర్ మరియు బొలెరో EX 7 సీటర్ A/C, 2017 మోడల్ వెహికల్ అమ్మబడును. ఫైనాన్స్ అవైలబుల్. సంప్ర: 83099 47382, 97047 66039
AJT -1156

**PLOTS FOR SALE**
తిరుపతి వేదాంతపురంకు సమీపములో స్వర్ణ-1లో తుడ ఫైనల్ అప్రూవ్డ్ వెంచర్‌లో 50 అంకణముల సౌత్ ఫేస్ ప్లాట్ అమ్మబడును. సంప్ర: 96768 47963
AJT -1158

**PLOTS FOR SALE**
తిరుపతి కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా సాయి మయూరి-1 తుడా అప్రూవల్ లే-అవుట్ నందు దక్షిణ ముఖం ప్లాట్ 50 అంకణములు అమ్మబడును. సంప్ర: 96768 47963
AJT - 1159

**NEUROLOGIST**
డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.
AJT - 200853

**ఎర్త్ అండ్ మూవర్స్**
పాత భవనాలను, బిల్డింగ్‌లను కొట్టి సైట్ క్లియర్ చేసి సెల్లార్ గుంతలు, పిల్లర్ గుంతలు ఎత్తి ఇవ్వబడును. మరియు సిమెంట్ రోడ్డు బ్రేకింగ్ చేయబడును. సంప్ర. : 86109 26629, 91216 62024
AJT - 200795

**WANTED**
హోటల్ విక్రమ్ (లాడ్జ్), RTC బస్ స్టాండ్ దగ్గర, తిరుపతి నందు 3 సంవత్సరాలు అనుభవం కలిగిన రిసెప్షనిస్ట్, రూమ్‌బాయ్స్, హౌస్ కీపింగ్ క్లీనర్లు కావలయును. Cont: 0877 - 2225313, 63636 94935.
AJT - 1162

**WANTED**
Project Manager required to work at GRASM TI MIGRANTS, APSACS (HIV AIDS) Project, Bairagipatteda, Tirupati. Qul: MSW Exp 5 years Can send to gramodayasamiti@gmail.com Contact: 9182322376, 8142173026 Last Date :20-04-2025
AJT - 200920

**WANTED**
TML బైపాస్‌రోడ్డు, తిరుపతిలో నూతనంగా ప్రారంభించబడిన బాబాయ్ ఎసి హోటల్ నందు పనిచేయుటకు కేప్టన్స్, కిచెన్ స్టాఫ్, స్టీవార్డ్ కావలెను. సంప్ర: 79938 17777
AJT -1145

**REAL ESTATES**
స్మార్ట్ సిటీ తిరుపతి ప్రతి ఏరియాలో ఓపెన్ ప్లాట్స్ పేరూరు- తుమ్మలగుంట బైపాస్ కమర్షియల్ ప్లాట్స్, ఇల్లులు, విల్లాస్, అపార్ట్‌మెంట్స్, ల్యాండ్స్ లీజ్ ఇవ్వబడును మరియు అమ్మించబడును. సంప్ర 79974 61827
AJT -1144

**FLAT FOR SALE**
తిరుపతి కపిలతీర్థం దగ్గరలో NGOs కాలనీలో కొత్త అపార్ట్‌మెంట్ నందు Ready to Occupy 2 BHK ఫ్లాట్‌లు అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్, Please Cont. : 96668 21667
AJT - 75

**HOUSE FOR SALE**
వెస్ట్ ఫేస్ 16x45 అన్నమయ్య రోడ్, కొత్తపల్లి విలేజ్, తిరుపతిలో మస్తాన్ నాయుడు ప్లాట్లలో నిర్మించిన ఇల్లు అమ్మబడును. సెల్ : 9966467366
AJT - 1153

**WANTED**
A.V. Residential Layouts & Developers, Tirupati, Office నందు Recepionist and Sales Executive గా పనిచేయుటకు కావలెను. Persons: 2, Any Degree, Salary: 13 to 15 Thousands and incentives. Cont. 98669 24567, 80999 33302
AJT -200867

**బంగారం కొనబడును**
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టు మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.
AJA- 227149

**TO-LET**
తిరుపతి నిమ్మకాయల వీధి నందు బ్యూటీ పార్లర్, క్లినిక్, ఆర్యవర్క్ చేసుకోవడానికి అన్ని సదుపాయాలు కలిగిన గృహం అద్దెకు కలదు. సంప్ర. : 98483 15414
AJT -239852

**PLOTS FOR SALE**
తిరుపతి IIT, IISER అనుకొని నేషనల్ హైవేలో ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్స్ ధర 6లక్షలకే, స్పాట్ రిజిస్ట్రేషన్, డైరెక్ట్ ఓనర్, ఫోన్: 95027 74175, 79959 92114
AJT -1146

**FLAT FOR SALE**
తిరుపతి KT రోడ్డు, NGO కాలనీ My Home అపార్ట్‌మెంట్‌లో 5th Floor, డూప్లెక్స్, సౌత్ ఫేస్, ఫ్లాట్ నెం. 504 (2300 Sft.) కార్ పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మబడును. సంప్ర.:95050 55556, 98662 34866
AJT 1157

**పాఠకులకు ముఖ్యగమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

# శ్రీకాళహస్తి
## సత్యవేడు

## కిక్కిరిసిన ముక్కంటి ఆలయం


ఆలయంలో వేచి ఉన్న భక్తులు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిక్కిరిసింది. వారాంతం, వేసవి సెలవులు కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సుమారు 25వేల మంది దర్శించుకున్నట్లు ఆలయాధికారులు తెలిపారు.




### స్వచ్ఛాంధ్రలో
# భాగస్వాములవుదాం

**- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి**

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛాంధ్రలో భాగస్వాములవుదామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని భాస్కరపేట పురపాలకసంఘ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి స్వచ్ఛాంధ్రపై ప్రమాణ స్వీకారం చేయించారు. టీడీపీ నాయకులు విజయకుమార్, చెంచయ్యనాయుడు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. వన్‌టౌన్ సీఐ గోపీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ పార్కులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేశారు. పురపాలకసంఘ సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

- వరదయ్యపాళెం: వరదయ్యపాళెం బస్టాండు ఆవరణలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. ఎంపీడీవో ప్రసాద్, ఈవోపీఆర్డీ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. టీడీపీ మండలాధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి, నాయకులు నందకిషోర్‌రెడ్డి, చలపతి నాయుడు, నరసరాజు, రమణయ్య, కోటి, ఈవో బసిరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
- రేణిగుంట: స్థానిక బిస్మిల్లానగర్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, డిప్యూటీ ఎంపీడీవో ప్రభురావులు పారిశుధ్య కార్మికులతో కలిసి చెత్తను ఎత్తి ట్రాక్టర్‌లోకి వేశారు. సర్పంచ్ నగేశ్, డీఎస్పీ శ్రీనివాసరావు, కార్యదర్శి మణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్ఐ సుధాకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- పిచ్చాటూరు: పిచ్చాటూరులో విద్యార్థులతో కలసి ఎంపీడీవో మహ్మద్‌రఫీ, సర్పంచ్ రోస్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, రిటైర్డ్ హెచ్ఎం రామలింగం, సచివాలయ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎంపీడీవో ఆధ్వర్యంలో ఈ-వ్యర్థాలపై పిచ్చాటూరు జడ్పీ హైస్కూలు విద్యార్థుల చేత అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంఈవో-2 యుగంధర్ రాజు, హెచ్ఎం గిరిప్రకాష్, అమ్ములు, వెంకటేష్, రమేష్, మంజుల, మల్లీశ్వరి, పూర్ణిమ దేవి, ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- బుచ్చినాయుడుకండ్రిగ: పల్లమాల ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలసి డీవైఈవో ప్రభాకర్‌రాజు ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఎంపీడీవో త్రివిక్రమ్‌రావు, ఎంఈవోలు రవీంద్రనాత్, మునిసుబ్రమణ్యం, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.


శ్రీకాళహస్తి, వరదయ్యపాళెంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, ఆదిమూలం - రేణిగుంటలో చెత్తను సేకరిస్తున్న ఏఎస్పీ రవి మనోహరాచారి


పిచ్చాటూరులో ఈ-వ్యర్థాలపై అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

## బాలికను మోసం చేసిన యువకుడిపై పోక్సో కేసు

వరదయ్యపాళెం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఓ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. వరదయ్యపాళెం పంచాయతీకి చెందిన శ్రావణ్‌కుమార్ ఓ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా కోరిక తీర్చుకున్నాడు. బాలిక గర్భం దాల్చడంతో పెళ్లికి నిరాకరించాడు. దీంతో బాలిక పోలీసులను ఆశ్రయించడంతో నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు.

## గృహ నిర్మాణాలకు చేయూత

వరదయ్యపాళెం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణం కార్యక్రమంలో భాగంగా గత వైసీపీ ప్రభుత్వంలో నిలిచిపోయిన నిర్మాణాలకు అదనంగా రూ.50వేలు అందించింది. శనివారం ఎమ్మెల్యే ఆ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. డీఈ శేషగిరి, ఇన్‌ఛార్జి ఏఈ హేమకుమార్, టీడీపీ మండలాధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







